Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 | సంచిక : 300 | పేజీలు 8 | వెల : 5 | శుక్రవారం 15 మే 2026

విలేకరులు కావలెను


తెలుగు పత్రికా రంగంలో

మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉత్తేజిత తెలుగు దినపత్రికకు మరియు UV9 కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను

ఉత్తేజిత దినపత్రిక UV9

Contact : 94401 40418, 63038 17489





Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 | సంచిక : 300 | పేజీలు 8 | వెల : 5 | శుక్రవారం 15 మే 2026

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో

మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉత్తేజిత తెలుగు దినపత్రికకు మరియు UV9 కేబుల్ TV చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను



ఉత్తేజిత దినపత్రిక | UV9

Contact : 94401 40418, 63038 17489



## అల్పపీడనంతో కోస్తాంధ్ర, రాయలసమీాల్లో వర్షాలు

16 నాటికి అండమాన్‌లోకి నైరుతి ప్రవేశం





## పొదుపు మంత్రంనై

# కేబినేట్‌లో చర్చ

- వారానికి ఓ సారి వెహికిల్ హాలిడే ప్రతిపాదన
- వర్క్‌ఫ్రమ్‌పైనా మావేశంలో సుదీర్ఘ చర్చ
- మంత్రులు సైకిళ్లపై సచివాలాయానికి రావాలసి సూచన
- ప్రజలకు అవహ్వాన కల్పించాలని నిర్ణయం

దేశాన్ని మనం కాపాడుకోవాలని చెప్పారు. అందరం కాన్వాయ్‌లు తగ్గించుకుంటే సరిపోదని అన్నారు. ఇంకా ఇతర పొదుపు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వాడే వాహనాలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చుకోవాలని మార్గనిర్దేశం చేశారు.

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సూచించిన పొదుపు చర్యలపై ప్రత్యేకంగా కేబినెట్‌లో చర్చించారు. ఏపీలో ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోంపై చర్చించినట్లు సమాచారం. సూర్యఘర్, పీఎం కుసుంను సీరియస్‌గా తీసుకోవాలని సీఎం ఆదేశించారు. దేశాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యత అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. కాన్వాయ్‌ల తగ్గింపుతో సరిపోదని.. మరిన్ని పొదుపు చర్యలు అవసరమని అభిప్రాయపడ్డారు. ప్రజలకు ముందుగా అవగాహన కల్పిద్దామని తెలిపారు. వారానికి ఒక రోజు నో వెహికల్ డే పాటిద్దామని పిలుపునిచ్చారు. కొన్ని రోజులు మంత్రుల విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని అన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులు పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ వాడాలని సూచించారు. అవసరమైతే సెక్రటేరియట్‌కి సైకిల్ మీద రావాలని మార్గనిర్దేశం చేశారు. సంక్షోభ నిర్వహణ అందరికీ రావాలని సూచించారు. సంక్షోభాన్ని మేనేజ్ చేయడం అందరు తెలుసుకోవాలని సూచించారు. ఈ విషయంలో మంత్రులు, అధికారులకు బాధ్యత ఉంటుందని తెలిపారు. దేశాన్ని మనం కాపాడుకోవాలని చెప్పారు. అందరం కాన్వాయ్‌లు తగ్గించుకుంట

మిగతా 2లో

## 40 అంశాలకు కేబినేట్

# ఆమోదం

రూ.2లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టే 25 ప్రాజెక్టులకు ఓకే

ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, భారీ సోలార్ ప్రాజెక్టులకు అనుమతి

ఎపి కేబినేట్‌లో కీలక నిర్ణయాలు

2లో..


కర్నూలు విమానాశ్రయం పీపీపీ మోడల్‌లో అభివృద్ధి ప్రతిపాదన చర్చకు వచ్చింది. వివిధ సంస్థలకు భూముల కేటాయింపులపై క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. ఎంఎస్‌ఎంఈలకు నిధుల సౌలభ్యానికి ప్రత్యేక ఏర్పాటుపై చర్చించింది. సాగునీటి కాల్వల విస్తరణ, రోడ్లు, పరిశ్రమలకు మౌలిక సదుపాయాలపై మంత్రివర్గంలో చర్చ జరిగింది.

## బండి భగీరథ్ బెయిల్ పిటిషన్ విచారణ

వారం రోజులకు వాయిదా వేసిన కోర్టు

బెయిల్‌పై నేడు తీర్పు ఇవ్వనున్న హైకోర్టు

2లో..






2లో..

## పీఎంజే జ్యువెలరీ షాపు

# దోపిడీ కేసు



2లో..

## గార్బేజీ స్టేషన్‌లో జెసిబి వాహనాలు

కొత్త వాహనాలను ప్రారంభించిన ఎంపి



## మరోమారు తెరపైకి ఫార్ములా కేసె

కెటిఆర్ తదితరులకు ఎసిబి నోటీసులు

జూలై 31న విచారనకు రావాలని ఆదేశాలు

హైదరాబాద్:తెలంగాణలో సంచలనం రేపిన ఫార్ములా-ఈ రేస్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు పలువురు కీలక అధికారులకు ఏసీబీ ప్రత్యేక కోర్టు సమన్లు జారీ చేసింది. జూలై 31వ తేదీన విచారణకు వ్యక్తిగతంగా హాజరు కావాలని కోర్టు ఆదేశాలు జారీ చేయడంతో రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి నోటీసులు జారీ చేసింది. ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏసీబీ కోర్టు సమన్లు జారీ చేసింది. ఆయనతో పాటు ఏ2గా ఉన్న ఐఏఎస్ అధికారి అర్వింద్‌కుమార్, ఏ3 హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి, ఏ4 స్పోర్ట్స్ కన్‌స్టలెంట్ కిరణ్ మల్లేశ్వర్‌రావుకు సమన్లు జారీ అయ్యాయి. జులై 31న విచారణకు రావాలని కోర్టు ఆదేశించింది.



## చివరిగింజ వరకు కొంటాం

రూతులకు మంత్రి ఉత్తమ్ హామీ

పొంగులేటితో కలసి పాలేరు ధాన్యం కనుగోళ్లు పరిశీలన

ఖమ్మం:రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో వరి రైతులు ఎవరూ అధైర్య పడవద్దని భరోసా కల్పించారు. గురువారం కూసుమంచి మండలం పాలేరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. ట్రాన్స్‌పోర్ట్, హమాలీల విషయంలో కొంత ఇబ్బంది ఉందని చెప్పుకొచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా తిరిగి ఆ సమస్యను ప్రభుత్వం పరిష్కారింస్తోందని పేర్కొన్నారు.



## ఉపాధి హామీ ద్వారా

# 137.97 లక్షల పనిదినాలు

విజయనగరం: జిల్లాలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 137.97 లక్షల పనిదినాలు కల్పించినట్లు రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పనిదినాలకు సంబంధించి వేతనాల రూపంలో రూ.310.31 కోట్లు చెల్లింపులు వారి ఖాతాల్లో వేసినట్టు మంత్రి తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి జనరేట్ చేసిన మెటీరీయల్ మొత్తం విలువ రూ. 173.60 కోట్లు కాగా.. జనవరి నెల వరకు రూ.71.67 కోట్లు చెల్లింపులు చేసినట్లు పేర్కొన్నారు. ఇంకా పెండింగ్ ఉన్న రూ. 101.93 కోట్లు త్వరలోనే లబ్దిదారుల ఖాతాలో జమచేస్తామన్నారు.

# నందికొట్కూర్‌లో పవర్ ట్రాక్ ట్రాక్టర్ షోరూం ప్రారంభం...!

**- ట్రాక్టర్ షోరూమ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే**

**- గిత్తను సన్మానించిన ట్రాక్టర్ షోరూమ్ సిబ్బంది**

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి మే 14**





-: పట్టణంలో మార్కెట్ యార్డ్ సమీపంలో గల జనత హాస్పిటల్ పక్కన ఉన్న కాంప్లెక్స్ లో గురువారం ఏఆర్ మోటార్స్ షాపు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన పవర్ ట్రాక్ ట్రాక్టర్ షోరూం ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు . ముందుగా ఎమ్మెల్యే కు నాగలూటి గ్రామ టిడిపి అధ్యక్షులు సంపంగి రవీంద్రబాబు, మండల టిడిపి నాయకులు పుష్పగుచ్చం అందజేసి సాదర స్వాగతం పలికారు. అనంతరం పవర్ ట్రాక్ ట్రాక్టర్ షో రూమ్ ను ఎమ్మెల్యే గిత్త జయసూర్య,రవీంద్రబాబు, ఆర్ .లక్ష్మణ్ ,ఎండి సంపంగి రమేష్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ట్రాక్టర్ షోరూమ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి ఆధునిక సాంకేతికతతో కూడిన ట్రాక్టర్లు రైతులకు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ షోరూమును ఏర్పాటు చేయడం చాలా అభినందనీయం అన్నారు. అనంతరం నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య ను పూలమాలవేసి

దుష్యాలువతో ట్రాక్టర్ షోరూమ్ సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత పత్తి విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు



**: వ్యవసాయ అధికారి పి. షేక్షావలి**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు మే 14:**





నందికొట్కూరు మండలం నందికొట్కూరులో మండల వ్యవసాయ అధికారి పి. షేక్ షావలి ఆధ్వర్యంలో ప్రైవేట్ విత్తన దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ, 5 విత్తన దుకాణాలలో ఎఫ్‌బి సైడ్ టాలరెంట్ ట్రైట్ టెస్ట్ నిర్వహించి, విత్తనాల శాంపిల్స్‌ను పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపించామని అన్నారు. హెచ్ టీ పత్తి విత్తనాలను నిల్వ చేయడం, అమ్మడం, సాగు చేయడం చట్టరీత్యా నిషేధితమని పేర్కొన్నారు. ఎవరైనా నిషేధిత పత్తి విత్తనాలను అమ్మినా, నిల్వ చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ అధికారి ప్రైవేట్ విత్తన దుకాణాల యజమానులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపాటి జమ్ములయ్య పార్థివ దేహానికి నివాళులు అర్పించిన

## ఎమ్మెల్యే, మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు మే 14:**



నందికొట్కూరు మండలం అల్లూరు గ్రామంకు చెందిన ఆశావర్కర్ శ్యామలమ్మ భర్తతిరుపాటి జమ్ములయ్య అనారోగ్యం కారణంగా మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గిత్త జయసూర్య, సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డిలు పూలమాల వేసి వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగినది. అనంతరం సున్నంపల్లి శ్రీనివాసులు, కురువ వెంకటేశ్వర్లు, మాండ్ర పురుషోత్తం రెడ్డి, నాగేంద్ర, కృష్ణ, మద్దిలేటి, ఏసన్న,నివాళు లు అర్పించారు.

# కాన్వాయ్‌ల కార్లు తగ్గితే పొదుపు కాదు !

అధికార పార్టీ నేతల విన్యాసాలు మొదలయ్యాయి. చమురు సంక్షోభం దృష్ట్యా ఖర్చులు తగ్గించుకోవాలని, వర్క్ ఫ్రమ్ హోమ్ పెరగాలని, బంగారం కొనొద్దని ఇలా..ప్రధాని పలు సూచనలు చేశారు. వాటిని బిజెపి పాలిత రాష్ట్రాల సిఎంలు, ఎన్‌డిఎ పాలిత సిఎంలు స్వాగతించారు. ఇందులో కాన్వాయ్‌లో కార్ల సంఖ్యను మాత్రమే తగ్గించారు. ప్రధాని కూడా కాన్వాయ్ తగ్గించారు. నిజానికి రాజకీయంగా దుబరా ఖార్చుల గురించి ఆలోచించడం లేదు. ఓ వైపు విమాన ఇంధన ధరలు పెంచడంతో విమానాలను రద్దు చేస్తున్నారు. ఇది సామాన్యులపై పెనుభారం మోపుతోంది. విదేశీయానం అంటే ప్రజలు ఎంజాయ్ చేయడానికి వెళ్లడం లేదు. తమ పిల్లల దగ్గరకు వెళ్లాలన్న తల్లిదండ్రులకు వియారన టిక్కెట్ ధరలు తడిసి మోపెడు అవుతున్నాయి. వీటిని ఆదా చేసేందుకు ప్రభుత్వాలు ఆలోచించడం లేదు. కాన్వాయ్‌ల తగ్గింపుతో ఆర్థిక వ్యవస్థ బలోపేతం కాదు. ఆర్థిక వ్యవస్థకు గుదిబండగా ఉన్న వందలాది పతకాలు, రాజకీయ పార్టీల ఖర్చులు వంటివి తగ్గాలి. శాసనమండళ్లతో పెద్దగా పనిలేదు. జడ్పీటిసి, ఎంపిటిసిలతో పెద్దగా పనిలేదు. వీటిని తగ్గించాలి. ప్రజాప్రతినిధులు రెండేసి పెన్షన్లు తీసుకుంటున్నారు. ఈ పెన్షన్లను పూర్తిగా రద్దు చేయాలి. ఈ ఖర్చు ఎంతో లెక్క కట్టాలి. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రమాద ఘంటికలు మోగిస్తోన్న వేళ ఎక్కడ ఖర్చులు తగ్గించాలో మోడీ చెబితే బాగుంటుంది. ఆచరిస్తే మరీ మంచిది. ప్రజాస్వామ్యం పేరుతో ప్రజాప్రతినిధులు ప్రజల డబ్బుతో విలాసాలు చేస్తున్నారు. దీనిపై ప్రధాని మోడీ దృష్టి సారించాలి. పశ్చిమాసియాలో చోటుచేసుకుంటున్న పరిణామాలు మన దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఆర్థిక సంక్షోభం దిశగా పయనిస్తున్న తీరును చూస్తున్నాం. వరుసగా స్టాక్ మార్కెట్లు కుప్పకూలడం, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ, రూపాయి విలువ పతనం కొనసాగడం, ద్రవ్యోల్బణం అడ్డు అదుపులేకుండా పెరగడం, అంతర్జాతీయంగా ముడి చమురు ధరల పెరుగుదల, ఇవన్నీ కలిపి దేశ ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఈ క్రమంలో దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి పొదుపు చర్యలు తీసుకోవాల్సిందే. కఠిన చర్యలకు ఉపక్రమించాలి. కేవలం కాన్వాయ్‌ల కార్లు రద్దుతో చేతులు దులుపుకుంటే సరిపోదు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ చేసిన పొదుపు సూచనలు పరిస్థితి తీవ్రతను మరింత స్పష్టం చేశాయి. స్టాక్‌మార్కెట్లు కుప్పకూలి, లక్షల కోట్ల రూపాయల సంపద ఆవిరి కావడం, విదేశీ పెట్టుబడు దారులు పెద్ద ఎత్తున నిధులు వెనక్కి తీసుకోవడం వంటి పరిణామాలన్నీ ఆర్థికసంక్షోభ తీవ్రతకు అద్దం పడుతున్నాయి.అదే సమయంలో ద్రవ్యోల్బణం పెరుగుతున్న తీరు మరింత ఆందోళనకరం. ఏప్రిల్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 3.48 శాతానికి చేరి 13 నెలల గరిష్ఠాన్ని నమోదు చేసింది. ఆహార ద్రవ్యోల్బణం 4.2 శాతానికి పెరగడం సామాన్య కుటుంబాల పై తీవ్రమైన భారం మోపుతోంది. పప్పుధాన్యాలు, కూరగాయలు, వంటనూనెలు, పాల ఉత్పత్తుల ధరలు వరుసగా పెరుగుతుండగా, ప్రజల ఆదాయం మాత్రం పెరగడం లేదు. దేశ వ్యాప్తంగా నిరుద్యోగం పెరుగు తుండటం, అసంఘటిత రంగంలో ఉపాధి క్షీణించడం, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనుల నిధులను తెగ్గోయడం వంటి చర్యలు ఇప్పటికే ప్రజల కొనుగోలు శక్తిని దారుణంగా దెబ్బతీశాయి. దీనికితోడు ఇప్పుడు పెట్రోల్, డీజిల్ ధరలు పెంచక తప్పదని సూచనలు చేస్తున్నారు. ఆర్‌బిఐ గవర్నర్ మల్హోత్రా కూడా ఇదే విషయం చెప్పారు. ధరాఘాతం నుండి ప్రజలకు ఊరటనిచ్చే చర్యలు తీసుకోవడానికి బదులుగా కేంద్ర ప్రభుత్వం మరింతగా భారాలు మోపేందుకు కసరత్తు చేయడం దారుణం! అంతర్జాతీయ ముడి చమురు ధరలు పెరుగుతుండటాన్ని సాకుగా చూపుతూ పెట్రో ఉత్పత్తుల ధరలు పెంచడానికి ఇప్పటికే సిద్ధమైంది. 'పెట్రో ధరలు పెరగవని నేను చెప్పలేను అంటూ సాక్షాత్తు కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పూరీ ప్రకటించారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఇదే మాదిరి కొనసాగితే పెట్రోల్, డీజిల్ ధరల పెంపు తప్పకపోవచ్చంటూ రిజర్వు బ్యాంకు గవర్నర్ సంజయ్ మల్హోత్రా చేసిన వ్యాఖ్యలతో దేశంలో పెట్రో మోత తప్పదని తెలిపోయింది. అయితే, ఏ స్థాయిలో ధరలు పెరుగుతాయి, ఎప్పటి నుండి పెరుగుతాయి అన్న అంశంపైనే స్పష్టత రావాల్సిఉంది. నాలుగేళ్లుగా పెట్రో ధరలు పెరగలేదంటూ తాజాగా చేయబోయే పెంపునకు సమర్ధనగా కేంద్రం చేస్తున్న వాదనలు ఏ మాత్రం సమర్ధనీయం కాదు. పెట్రో ధరలు పెరగ్గానే అమాంతంగా అన్ని వస్తువుల ధరలు పెరుగుతాయి. నిత్యావసరాలు ఆకాశాన్ని అంటుతాయి. కాబట్టి ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలి. పొదుపు అన్నది ప్రజాప్రతినిదుల దుబారాలను తగ్గించడంతో మొదలు కావాలి. చమురు ధరలు పెరిగితే రవాణా వ్యయం పెరిగి, దాని ప్రభావం అన్ని వస్తువులపై పడటం ఖాయం. బంగారం కోనుగోళ్లను ఏడాదిపాటు నిలిపి వేయాలని ప్రధాని సూచించగా, కేంద్ర ప్రభుత్వం తాజాగా బంగారం, వెండిపై దిగుమతి సుంకాలను 6 నుండి 15 శాతానికి పెంచడం కూడా ప్రజలపై భారాలు మోపడం తప్ప మరోటి కాదు. ప్రజలు త్యాగాలు చేస్తే ప్రజాప్రతినిధులు ఎంజాయ్ చేయడం ఎంతవరకు సమంజసం. లక్షల్లో జీతు, భత్యాలు, ఉచిత బంగళాలు, కరెంట్ ఫ్రీ, ఫోన్లు ఫ్రీ ఎందుకో చెప్పాలి. ఇవన్నీ ప్రజలను ఉద్ధరించే చర్యలు ఎంతమాత్రం కావు. దీనికితోడు చిన్న మధ్య తరహా పరిశ్రమలు ఒత్తిడిలో ఉండటం, రైతాంగ ఆదాయం స్థిరంగా లేకపోవడం వంటి అంశాలు దేశ ఆర్థిక వృద్ధిని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. ధరల నియంత్రణ చర్యలు, ఉపాధి హామీ, వ్యవసాయ, చిన్న పరిశ్రమల రక్షణపై దృష్టి పెట్టాలి. పొదుపును సీరియస్‌గా తీసుకుని ప్రజాప్రతినిధుల జీతాలు, పెన్షన్లు రద్దు చేయాలి. వారి విదేశీ ప్రయాణాలను, విమానాలను వేసుకుని ఊరేగడాన్ని, హెలకాప్టర్లు వేసుకుని ఊరూరా తిరగడాన్ని అడ్డుకోవాలి. ఇవి మాత్రమే దేశానికి మేలు చేస్తాయి.

# సింగరేణిలో మహిళా డంపర్ ఆపరేటర్ల నియామకం

**తొలిసారిగా భారీ డంపర్లను నడపనున్న మహిళా కార్మికులు**

**మహిళా శక్తికి ప్రాధాన్యత ఇవ్వాలన్న ఆదేశంపై స్పందించిన సింగరేణి**

**వివిధ క్లిష్టతర బాధ్యతల నిర్వహణపై మహిళలకు అవకాశాలు**

**హెవీ మోటార్ వెహికిల్ శిక్షణను పూర్తి చేసిన 13 మంది మహిళా ఉద్యోగులు**

హైదరాబాద్: మహిళాభివృద్ధికి అధిక ప్రాధాన్యనిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థలో కూడా మహిళా శక్తికి తగు ప్రాధాన్యతనిచ్చి ప్రోత్సహించాలని ఆదేశించడంతో సింగరేణి చరిత్రలో తొలిసారిగా భారీ డంపర్ల ఆపరేటర్లుగా కొందరు మహిళలకు కంపెనీ అవకాశం కల్పించేందుకు చర్యలు చేపట్టింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశంపై సింగరేణి యాజమాన్యం మహిళా డంపర్ ఆపరేటర్ల నియామకానికి శ్రీకారం చుట్టింది. ఓపెన్ కాస్ట్ గనుల్లో బొగ్గు, ఓవర్ బర్డెన్ ను గని క్వారీ నుండి ఉపరితలానికి రవాణా చేయడానికి యాజమాన్యం 60 నుంచి 100 టన్నుల భారీ డంపర్లను వినియోగిస్తుంది. సింగరేణిలో గత 50 ఏళ్లుగా నిర్వహిస్తున్న ఓపెన్ కాస్ట్ గనుల్లో ఇప్పటివరకు కేవలం మగ ఆపరేటర్లు మాత్రమే ఈ భారీ డంపర్ లను నడుపుతూ వస్తున్నారు. ఎందుకంటే ఈ డంపర్లను నడపడం కొంత కష్టంతో పాటు శారీరక దృఢత్వం, డ్రైవింగ్ నైపుణ్యం అవసరమై ఉంటాయి, పైగా మండే ఎండల్లోనూ, భారీ వర్షాలు, తీవ్రమైన చలి పరిస్థితులను తట్టుకొని మూడు షిఫ్టుల్లో కూడా డంపర్లు నడపాల్సి ఉంటుంది. ఇంత కష్టతరమైన పనిని పురుష ఆపరేటర్లు మాత్రమే నిర్వహిస్తూ వస్తున్నారు. అయితే సింగరేణి సంస్థలో ఇటీవల మహిళా ఉద్యోగుల సంఖ్య క్రమంగా పెరుగుతూ వచ్చింది. మహిళా శక్తిని సద్వినియోగం చేసుకోవాలని, వారి నైపుణ్యాలను, శక్తి సామర్థ్యాలను కూడా వినియోగించడానికి తగు ప్రాధాన్యత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం సింగరేణిని ఆదేశించింది. ఈ నేపథ్యంలో సింగరేణి సంస్థ ఓపెన్ కాస్ట్ గనుల్లో డంపర్ ఆపరేటర్లుగా పని చేయడానికి ఆసక్తి గల మహిళా ఉద్యోగుల నుంచి దరఖాస్తులను కోరింది. మొదట దాదాపు 35 మంది వరకు ముందుకు వచ్చారు. అయితే భారీ డంపర్లను నడపడానికి వారికి అంతకుముందే సాధారణ డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు భారీ వాహనాలను నడిపే లైసెన్స్ కూడా అవసరమై ఉన్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకున్న యాజమాన్యం సిరిసిల్లలో ఉన్న తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్స్ (ట్రైడ్స్)అనే సంస్థ ద్వారా ఆసక్తి గల మహిళలకు కంపెనీ ఖర్చులతో భారీ వాహనాలపై ఉచిత డ్రైవింగ్ శిక్షణను అందించింది. ÷క్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న 13 మంది మహిళా ఉద్యోగులు తాము డంపర్ ఆపరేటర్లుగా పనిచేయటానికి సంసిద్ధంగా ఉన్నామని కంపెనీకి తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న వీరందరికీ త్వరలో విడుదలయ్యే డంపర్ ఆపరేటర్ల నియామకల్లో అవకాశం కల్పించనున్నట్లు యాజమాన్యం తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతపై ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో సింగరేణి సంస్థ కూడా ఆ దిశగా కీలక అడుగులు వేస్తోంది. పురుషులకు మాత్రమే పరిమితమైన కఠినమైన పనుల్లో మహిళలకు సైతం ప్రాధాన్యతనిస్తూ సింగరేణి సంస్థ తొలిసారిగా డంపర్ ఆపరేటర్లుగా మహిళలకు కూడా అవకాశం కల్పించటానికి విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది, ఈ విధంగా అనతి కాలంలోనే సింగరేణి సంస్థలో భారీ డంపర్లపై మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో కనపడే అవకాశం ఉంది. సందర్భంగా కొందరు మహిళా ఆపరేటర్లు మాట్లాడుతూ, భారీ డంపర్లను నడపడం శారీరక కష్టం, నైపుణ్యంతో కూడుకున్న పని అని, తాము చేయగలమో లేదో అని కొంత భయపడినప్పటికీ,

స్వయంగా డంపర్లు నడుపుతున్నప్పుడు తాము కూడా ఇటువంటి పనులు చేయగమన్న ఆత్మవిశ్వాసం కలగిందన్నారు. నేటి ఆధునిక కాలంలో మహిళలు అన్ని రంగాలతో పాటు రోదసిలోకి వెళ్తున్నారని కనుక గనిలోని డంపర్లను మహిళలు నడపడం అంత కష్టమేమీ కాదని, ఇటువంటి మంచి అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి, సింగరేణి యాజమాన్యానికి తాము ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వారు పేర్కొన్నారు.

సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, ఇంధన శాఖామాత్యులు శ్రీ భట్టి విక్రమార్క మల్లు ల ఆదేశాల మేరకు సింగరేణిలో మహిళా శక్తికి తగిన అవకాశాలు కల్పిస్తూ వస్తున్నామని, బెల్లంపల్లి ఖైరీగూడ ఓపెన్ కాస్ట్ గనిలో అత్యంత క్లిష్టమైన బ్లాస్టింగ్ విభాగంలో కూడా కేవలం మహిళలను మాత్రమే నియమించగా వారు పురుష ఉద్యోగులతో సమానంగా బ్లాస్టింగ్ ను విభాగాల్లో కూడా మహిళలు రాణిస్తున్నారని ఒక అధికారి పేర్కొన్నారు. సంస్థ చరిత్రలో తొలిసారిగా మహిళా రెస్క్యూ జట్టును కూడా ఏర్పాటు చేశామన్నారు. ఇలాగే ఇకపై కూడా వివిధ క్లిష్టతరమైన ఉద్యోగాలలో ఆసక్తి గల మహిళలకు పురుషులతో సమానంగా అవకాశాలు ఇవ్వడం జరుగుతుందని అధికారులు పేర్కొంటున్నారు.

# పదేపదే విమర్శలు తగని పని

## అభివృద్ధి కోసం కష్టపడితే అడ్డుకోవడం సరికాదు

## వైసిపి నేత బైరెడ్డి తీరుపై మండిపడ్డ మంత్రి టిజి భరత్

కర్నూలు: అదే పనిగా విమర్శలు యచేయడం మానుకోవాలని వైసీపీ నేత బైరెడ్డి సిద్దార్థ్ రెడ్డిపై ఏపీ పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి టీజీ భరత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం కర్నూలు వేదికగా ఆయన మీడియాతో మాట్లాడారు. కర్నూల్‌లో తమ పోలింగ్ బూత్ ఇన్‌చార్జి సునీల్‌పై హత్యాయత్నం జరిగిందని తెలిపారు. ఈ విషయంపై పోలీసులు బాలు అనే వైసీపీ వ్యక్తిని విచారించారని అన్నారు. దీంతో ఈ అంశాన్ని డ్రామా రూపంలో బైరెడ్డి తెరపైకి తీసుకువచ్చారని ధ్వజమెత్తారు. ఆయనకు మైండ్ లేక ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహించారు. బైరెడ్డి సిద్దార్థ్ రెడ్డి ఒక జోకర్ అని జగన్‌కు కూడా తెలుసునని ఎద్దేవా చేశారు. తనపై లేని పోని ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోనని హెచ్చరించారు. ఇంతవరకూ తమపై బైరెడ్డిలాగా ఆరోపణలు చేసిన వారు ఎవరు లేరని అన్నారు. ఈ విషయంలో తాను బైరెడ్డి సిద్దార్థ్ రెడ్డిపై పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు. ఈ పరువు నష్టం దావా కేసును ఆయన ఎలా ఫేస్ చేస్తారో చూస్తానని వార్నింగ్ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి పరిశ్రమలు, కంపెనీల రాకకోసం తాము ఎంతగా కష్టపడుతున్నామో ప్రజలందరికీ తెలుసునని మంత్రి టీజీ భరత్ చెప్పుకొచ్చారు. ఐటీ కంపెనీలు, పరిశ్రమలు ఏపీకి తీసుకురావడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్, తాను ఎంతో కష్టపడుతు న్నామని వ్యాఖ్యానించారు. సీబీఎన్ బ్రాండ్ మూలంగానే తాము వీటిని సాధించగలుగుతున్నామని ఉద్ఘాటించారు. తమ మైండ్‌ను డైవర్ట్ చేయడానికి కర్నూలుకు బైరెడ్డి అనే ఓ జోకర్ వచ్చారని ఎద్దేవా చేశారు. ఆయన ఇక్కడకు వచ్చి పిట్టకథలు చెబుతున్నారని సెటైర్లు గుప్పించారు. బైరెడ్డి కర్నూలుకు వచ్చి తనపై లేని పోని ఆరోపణలు చేశారని ధ్వజమెత్తారు. ఆయన చేసిన ఆరోపణలపై తాను పశ్చాత్తాపం చెందాల్సి వస్తోందని పేర్కొన్నారు. బైరెడ్డి సిద్దార్థ్ రెడ్డికి చేతనైతే కర్నూలు నుంచి 2029 ఎన్నికల్లో వైసీపీ నుంచి టికెట్ తెచ్చుకోవాలని మంత్రి టీజీ భరత్ సవాల్ విసిరారు. ప్రజలు అప్పుడు ఆయనను గెలిపిస్తారో లేదో చూద్దామని అన్నారు. బైరెడ్డి చిన్నవయసులోనే జైలుకెళ్లారని.. హత్యకేసులో కూడా ఉన్నారని ఆరోపించారు. ఓర్వకల్లులో పరిశ్రమల కోసం తాము ఎంతో కష్టపడుతున్నామని చెప్పుకొచ్చారు. ఆయన వీటి గురించి తెలియకుండా చిల్లరగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. సోషల్ మీడియాలో వైరల్ అయితే.. తాను చాలా గొప్పవాడినని బైరెడ్డి అనుకుంటున్నారని విమర్శించారు. అందుకనే ఆయనకు జోకర్ బైరెడ్డి సిద్దార్థ్ రెడ్డి అని పేరు పెడుతున్నానని ఎద్దేవా చేశారు. తాను సీరియస్‌గా రాజకీయాలు చేస్తే తట్టుకోగలవా అని ప్రశ్నించారు. ఆయనకు నోటికి వచ్చినట్లుగా ఏది పడితే అది మాట్లాడితే చూస్తూ ఊరుకోనని హెచ్చరించారు. కర్నూలు వచ్చి స్టాండప్ కామెడీ షోలా.. బైరెడ్డి షో చేసి వెళ్లిపోయారని మంత్రి టీజీ భరత్ సెటైర్లు గుప్పించారు.

ఉత్తేజిత దినపత్రిక





# సిఎం రేవంత్‌ను కలిసిన పలువురు ప్రముఖులు



**హైదరాబాద్, మే 13 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని జూబ్లీహిల్స్ నివాసంలో పలువురు ప్రముఖులు కలిశారు. వీరంతా సిఎంను మర్యాదపూర్వకంగా కలిసారు. లోకాయుక్త జస్టిస్ రాజశేఖర్ రెడ్డి, ఇంజనీరింగ్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ రీజినల్ చైర్మన్ రామన్ రఘు , రీజనల్ డైరెక్టర్ జె. వి. రాజగోపాల్ రావు, సైనిక్ సంక్షేమ శాఖ డైరెక్టర్ బ్రిగేడియర్ ఎన్. ఆర్. బాబులు సిఎంను కలిసిన వారిలో ఉన్నారు.

# ఇంటర్ పరీక్ష రాసిని మాజీ మావోయిస్ట్ దేవ్‌జీ



**జగిత్యాల, మే 13 :** మావోయిస్టు మాజీ అగ్రనేత తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ ఇంటర్ పరీక్షకు హాజరయ్యారు. దాదాపు 45 ఏళ్ల తర్వాత జగిత్యాల జిల్లా కోరుట్లలో ఆయన ఈ పరీక్ష రాశారు. 1980-82లో దేవ్‌జీ కోరుట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఎంపీసీ చదివారు. విద్యార్థి రాడికల్ యూనియన్‌లో పనిచేస్తున్న సమయంలో సెకండియర్ తెలుగు పరీక్షను ఆయన బహిష్కరించారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో మావోయిస్టు ఉద్యమాన్ని వీడి జనజీవన స్రవంతిలో కలిసిన ఆయన.. ఇంటర్ బోర్డు ప్రత్యేక అనుమతితో పరీక్ష రాశారు. బుధవారం కోరుట్లలోని మ్యాస్టో జూనియర్ కళాశాలలో తెలుగు పరీక్ష రాశారు. న్యాయవాద కోర్సు చేసి పేదల కోసం పనిచేస్తానని దేవ్‌జీ చెప్పారు.

# శ్రీవాణి బుకింగ్స్‌లో ఎలాంటి లోపం లేదు

## సోషల్ మీడియా ప్రచారాలను నమ్మవద్దు: టిటిడి

**తిరుమల, మే 13 :** శ్రీవాణి ట్రస్టు టికెట్ల బుకింగ్‌పై సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లను నమ్మవద్దని తిరుమల తిరుపతి దేవస్థానం భక్తులకు విజ్ఞప్తి చేసింది. భక్తుల సౌకర్యార్థం టీటీడీ ఈ విషయంలో పూర్తి స్పష్టతనిచ్చింది. 2019 మే నెలలో ప్రవేశపెట్టిన శ్రీవాణి టికెట్ బుకింగ్ విధానాన్ని మరింత పారదర్శకంగా మార్చేందుకు టీటీడీ నిరంతరం కృషి చేస్తోంది. ముఖ్యంగా 2024 జూన్ నుండి భక్తులకు సురక్షితమైన సేవలు అందించేలా అత్యంత పటిష్టమైన సాఫ్ట్‌వేర్‌ను రూపొందించింది. శ్రీవాణి టికెట్ బుకింగ్ సైట్‌ను హ్యాక్ చేయడం కానీ, ఆ వ్యవస్థలో చొరబడటం కానీ ఎట్టి పరిస్థితుల్లోనూ సాధ్యం కాదు. అయితే, కొందరు దళారులు ఏఐ ఆధారిత ఆటో-ఫిల్లింగ్, ఆటో-కాపీయింగ్ వంటి పద్ధతుల ద్వారా వేగంగా టికెట్లు బుక్ చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు టీటీడీ గుర్తించింది. ఇలాంటి అనుమానాస్పద కార్యకలాపాలను సాంకేతిక విభాగం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అక్రమ బుకింగ్‌లను నిరోధిస్తోంది. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. సాఫ్ట్‌వేర్‌ను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తూ, ముందు వచ్చిన వారికి ముందు అనే ప్రాతిపదికన పారదర్శక బుకింగ్‌ను టీటీడీ అందుబాటులోకి తెచ్చింది. భక్తులు కేవలం అధికారిక టీటీడీ వెబ్‌సైట్ ద్వారానే టికెట్లు బుక్ చేసుకోవాలని, దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని టీటీడీ కోరింది.

# తప్పు చేస్తే ఎంతటివారైనా శిక్షార్హులే

## బండి భగీరథ్ విషయంలో వెనకడుగు లేదు మంత్రి సీతక్క స్పష్టీకరణ



**మహబూబాబాద్, మే 13 :** భగీరథ్ కేసులో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడా తాత్సారం చేయలేదని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఫిర్యాదు అందిన వెంటనే పోక్సో కేసు నమోదు చేశామని వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన కారణంగా కేసు నమోదు చేయడంలో ఒక్క రోజు ఆలస్యం జరిగిన మాట వాస్తవమేనని మంత్రి సీతక్క ఒప్పుకున్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కుమారుడు బండి భగీరథ్‌కు సంబంధించిన కేసు వివాదంపై మంత్రి సీతక్క స్పందించారు. కేంద్ర మంత్రి అయినా, ప్రధానమంత్రి అయినా తప్పు చేస్తే శిక్ష పడాల్సిందేనని అన్నారు. ఈ కేసులో సిట్ ఏర్పాటు చేయడం కాలయాపన కోసం కాదని, నిజానిజాలు వెలికితీయడానికేనని పేర్కొన్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులు ఎంతటి వారైనా పోలీసుల విచారణకు హాజరు కావాల్సిందేనని మంత్రి స్పష్టం చేశారు. రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబాలు మహిళలను గౌరవించాలని, ప్రజలను ప్రేమించాలని ఈ సందర్భంగా సీతక్క విజ్ఞప్తి చేశారు. బాలికపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. బాలిక కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు అయ్యింది. అప్పటి నుంచి అతను పరారీలో ఉన్నట్లు సమాచారం. బుధవారం పోలీసుల ఎదుట భగీరథ్ హాజరుకావాల్సి ఉంది. అయితే, వ్యక్తిగత కారణాల దృష్ట్యా ఈ నెల 15వ తేదీన విచారణకు హాజరవుతానని పేర్కొంటూ పేట్ బషీరాబాద్ పోలీసులకు, సిట్ అధికారులకు ఈ-మెయిల్‌తో పాటు భగీరథ్ ఓ లేఖ పంపించారు.

# ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

**హైదరాబాద్, మే 13:** మాదాపూర్‌లోని ఓ ప్రైవేట్ కాలేజీలో ఇంటర్ విద్యార్థిని పూజారెడ్డి ఆత్మహత్య తీవ్ర కలకలం రేపుతోంది. కాలేజీ హాస్టల్‌లో విద్యార్థిని ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. కోదాడకు చెందిన పూజారెడ్డి.. మాదాపూర్‌లోని ఓ ప్రైవేట్ కాలేజీలో ఇంటర్ చదువుతోంది. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని.. బెటర్మెంట్ కోసం పరీక్షకు అప్లై చేసుకుంది. బుధవారం నుంచి ఇంటర్ బెటర్మెంట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. పరీక్షలకు హాజరుకావాల్సి ఉండగా రాత్రి హాస్టల్‌లో విద్యార్థిని ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. తోటి విద్యార్థుల గమనించి వెంటనే హాస్టల్ వార్డెన్‌కు తెలియజేశారు. విద్యార్థిని ఆత్మహత్యపై హాస్టల్ సిబ్బంది.. పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసులు.. విద్యార్థిని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరీక్షల ఒత్తిడితోనే ఆత్మహత్య చేసుకున్నట్టు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విద్యార్థిని ఆత్మహత్యపై కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఎంతో భవిష్యత్తు ఉన్న తమ బిడ్డ ఇలా ఆత్మహత్య చేసుకోవడంపై తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# పోలీసుల విచారణకు భగీరథ్ గైర్హాజరు

**హైదరాబాద్, మే 13 :** కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్.. పోలీసుల విచారణకు గైర్హాజరయ్యారు. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు అయ్యింది. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం ఈ కేసును విచారిస్తోంది. ఇందులో భాగంగా విచారణకు రావాల్సిందిగా భగీరథ్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు పోలీసుల ముందు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే సమయం గడిచినప్పటికీ భగీరథ్.. పోలీసుల విచారణకు హాజరుకాలేదు. ఈ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లో పలు సెక్షన్లను పోలీసులు జోడించారు. బాధితురాలి నుంచి రెండోసారి స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేశారు. తాజాగా నిందితుడిపై తీవ్రమైన లైంగిక దాడి, ముందుగా ప్లాన్ చేసి లైంగిక చర్యలకు పాల్పడినట్లు సెక్షన్ 5 (ఠి)ను కూడా పోలీసులు జతపరిచారు. మరోవైపు ముందస్తు బెయిల్ కోసం తెలంగాణ హైకోర్టులో బండి భగీరథ్ పిటిషన్ వేశారు. గురువారం ఈ పిటిషన్‌పై హైకోర్టు వెకేషన్ బెంచ్ విచారణ చేయనుంది.

# విపక్షనేతల అంటే లెక్కలేదా?

## మోదీ తీరుపై విహెచ్ విమర్శలు

**హైదరాబాద్, మే 13 :** మోదీ ప్రభుత్వం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తోందని ప్రభుత్వ సలహాదారు వీ.హనుమంతరావు విమర్శలు గుప్పించారు. ప్రజాస్వామ్యం అంటే లెక్కలేకుండా పోయిందన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. అపోజిషన్ లీడర్ అంటే రబ్బర్ స్టాంప్ అని మోదీ భావిస్తున్నారని మండిపడ్డారు. సీబీఐ డైరెక్టర్ అపాయింట్మెంట్ విషయంలో అపోజిషన్ లీడర్ అభిప్రాయాన్ని తీసుకోవాలని సూచించారు. ప్రతిపక్ష నేత అభిప్రాయం తీసుకోకపోవడంతో రాహుల్ గాంధీ లేఖ రాసినట్లు చెప్పారు. ప్రధానికి రాహుల్ లేఖ రాయడాన్ని అభినందిస్తున్నట్లు తెలిపారు. మోదీకి అనుకూలంగా ఉన్న వాళ్లను సీబీఐ డైరెక్టర్‌గా నియమిస్తారా అని వీహెచ్ ప్రశ్నించారు. భజన చేసే వాళ్లకే మోదీ.. పదవులు ఇస్తున్నారని ఆరోపించారు. రాహుల్ పోరాటానికి తన సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు వీహెచ్ తెలిపారు. అంబేద్కర్‌ను, రాజ్యాంగాన్ని బీజేపీ అవమానిస్తోందని మండిపడ్డారు. జనగణనలో బీసీ కాలమ్ లేకపోవడం అన్యాయమన్నారు. ఆర్ఎస్ఎస్ చేతిలో నరేంద్ర మోదీ కీలు బొమ్మగా మారారని దుయ్యబట్టారు. 'సబ్ కా సాథ్.. సబ్ కా వికాస్' అబద్ధమని... బీజేపీ వికాసం మాత్రమే జరుగుతోందని వీహెచ్ వ్యాఖ్యానించారు

# బక్రీద్ సందర్భంగా పశువుల అక్రమ రవాణాపై నిఘా

- రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 203 చెక్ పోస్టుల ఏర్పాటు
- ఘర్షణలు తలెత్తకుండా కఠిన చర్యలకు ఆదేశం
- అధికారులతో డిజిపి సివి ఆనంద్ వీడియో కాన్ఫరెన్స్




**హైదరాబాద్, మే 13 :** ఈ నెల 27వ తేదీన జరిగే బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల అక్రమ రవాణాను పూర్తిగా నిరోధించాలని పోలీస్ అధికారులను డిజిపి సివి ఆనంద్ ఆదేశించారు. అలాగే సోషల్ మీడియాలో పుకార్లు పుట్టించే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. తెలంగాణలో బక్రీద్ పండుగను పురస్కరించుకుని శాంతిభద్రతల పరిరక్షణెళి లక్ష్యంగా పోలీస్ యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపడుతోందని డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. బుధవారం ఆయన వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీస్ కమిషనర్లు, జిల్లా ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, పశుసంవర్ధక శాఖ సెక్రటరీ కే. ఇలంబర్తి తదితరులతో కలిసి డీజీపీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడారు. ముఖ్యమంత్రి స్థాయిలో జరిగిన చర్చలు, అనంతరం ఉప ముఖ్యమంత్రి నిర్వహించిన సమీక్షా సమావేశ నిర్ణయాల మేరకు నిర్ణయాలు తీసుకున్నారు. బక్రీద్ పండుగ ఇతర పండుగల కంటే అత్యంత సున్నితమైనదని, ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా రెండు వర్గాల మధ్య ఘర్షణలు తలెత్తకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఇటీవల పశువుల అక్రమ రవాణా ఘటనలు వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో, స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ అమలు కోసమే ఈ వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పశువుల రవాణా విషయంలో కౌ స్లాటర్ యాక్ట్-1977, ట్రాన్స్‌పోర్ట్ యాక్ట్-1978, ప్రివెన్షన్ ఆఫ్ క్రూయల్టీ-1960 చట్టాలను కచ్చితంగా అమలు చేయాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లో 52 అంతరాష్ట్ర చెక్ పోస్టులతో పాటు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 203 చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు డీజీపీ వెల్లడించారు. అనుమానాస్పద ప్రాంతాల్లో తనిఖీలను ముమ్మరం చేయాలని, ముఖ్యంగా రానున్న 15 రోజుల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో జరిగే పశువుల సంతలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. చెక్ పోస్టుల వద్ద పశువుల రవాణాకు సంబంధించిన 'ఫిట్ టు ట్రాన్స్‌పోర్టేషన్', 'ఫిట్ టు స్లాటర్' వంటి ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, పండుగ ముగిసే వరకు ఈ తనిఖీలు నిరంతరాయంగా కొనసాగాలని ఆదేశించారు. శాంతిభద్రతల విషయంలో ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని డీజీపీ హెచ్చరించారు. పశువుల రవాణాపై ఎవరికైనా అనుమానం ఉంటే పోలీసులకు సమాచారం అందించాలే తప్ప, నేరుగా రోడ్లపైకి వచ్చి ఘర్షణ వాతావరణం సృష్టించకూడదని ఖురేషీలు, గోరక్షక బృందాలకు సూచించారు. నిబంధనలు మీరి రాద్ధాంతం చేసే వారిపై అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు సస్పెక్ట్ షీట్లు కూడా ఓపెన్ చేస్తామని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు రెండువర్గాల వారితో విడివిడిగా సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని కోరారు. పోలీస్, మున్సిపల్ పశుసంవర్ధక, రెవెన్యూ శాఖలు సమన్వయంతో వ్యవహరించాలని, ఇందుకోసం ప్రత్యేక వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసుకొని సమాచారాన్ని ఎప్పటికప్పుడు పంచుకోవాలని సూచించారు. అలాగే సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా ఉంచాలని, గందరగోళం సృష్టించేలా పోస్టులు పెట్టే వారిని స్టేషన్లకు పిలిపించి హెచ్చరించాలని చెప్పారు. గతంలో బక్రీద్ సందర్భంగా నమోదైన కేసులను దృష్టిలో ఉంచుకుని, ఈసారి ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని స్పష్టం చేశారు. మున్సిపల్ అధికారులు బక్రీద్ పండుగ అప్రమత్తతో ఉన్నారని స్పెషల్ సీఎస్ జయేశ్ రంజన్ తెలిపారు. కౌ స్లాటర్ యాక్ట్, ట్రాన్స్‌పోర్ట్ యాక్ట్, ప్రివెన్షన్ ఆఫ్ క్రూయల్టీ చట్టాలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. పశుసంవర్ధక శాఖ సెక్రటరీ కె. ఇలంబర్తి మాట్లాడారు. పశువుల రవాణాకు సంబంధించిన సర్టిఫికెట్లను ఇచ్చేందుకు వెటర్నరీ డాక్టర్లను అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో వెటర్నరీ డాక్టర్లు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ గోపీ, శాంతిభద్రతల డీజీపీ మహేశ్ ఎం భగవత్, ఐజీపీలు చంద్రశేఖర్ రెడ్డి, షానవాజ్ ఖాసిం, కార్తికేయ, ఇంటెలిజెన్స్ డీఐజీ భాస్కరన్ తదితరులు తగు సూచనలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పోలీస్ కమిషనర్లు, అన్ని జిల్లాల ఎస్పీలు, వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

# అత్యధిక మార్కులు సాధించిన బిసి విద్యార్థులకు పురస్కారం

## నేడు మంత్రి పొన్నం చేతుల మీదుగా అందచేత

**హైదరాబాద్, మే 13 :** రాష్ట్రంలోని బీసీ గురుకుల, బీసీ హాస్టల్‌లో ఉంటూ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన బీసీ విద్యార్థులకుఈనెల 14న ప్రతిభా పురస్కారాలు అందిస్తుందని రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. పదో తరగతి, ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బంజారా హిల్స్‌లోని కొమరం భీమ్ ఆదివాసి భవన్‌లో జరిగే కార్యక్రమంలో పురస్కారాలు అందిస్తున్నామని వివరించారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను ప్రతిభావంతులైన 508 మంది విద్యార్థులను సన్మానిస్తామన్నారు. పదో తరగతి ఫలితాలలో మహాత్మా జ్యోతిభా ఫూలే నుంచి 147 మంది విద్యార్థులు (576 కటాఫ్), బీసీ హాస్టల్ విద్యార్థులు 67 మంది (550 కటాఫ్) కి మొత్తం 214 మంది విద్యార్థులకు పురస్కారాలు అందిస్తున్నామని ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం 137 మంది విద్యార్థులు (988 కటాఫ్/1000), 28 మంది బీసీ హాస్టల్ విద్యార్థులు మొత్తం 165 మంది విద్యార్థులను సత్కరిస్తామని అన్నారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో (467/437/493 కటాఫ్) సాధించిన 107 మంది విద్యార్థులు, 22 మంది బీసీ హాస్టల్ విద్యార్థులు మొత్తం 129 మంది విద్యార్థులను సన్మానిస్తామని ఆయన తెలిపారు.



# నీట్‌ను పూర్తిగా రద్దు చేయాలి

## తమిళనాడు సిఎం విజయ్ డిమాండ్

**చెన్నై, మే 13 :** దేశవ్యాప్తంగా ఎంబీబీఎస్, బీడీఎస్ తదితర కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే 'జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష-యూజీ'ని (నీట్-యూజీ) మొత్తానికే రద్దు చేయాలని తమిళనాడు సీఎం విజయ్ డిమాండ్ చేశారు. నీట్ ప్రశ్నపత్రం లీక్ కావడం, పరీక్ష రద్దు వంటివి.. వ్యవస్థాగత లోపాలకు నిదర్శనమని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మొదటినుంచి నీట్‌ను తమిళనాడు వ్యతిరేకించిన అంశాన్ని ఆయన గుర్తుచేశారు. ఈ పరీక్షతో గ్రామీణ ప్రాంతాలు, ప్రభుత్వ పాఠశాలలు, తమిళ మాధ్యమానికి చెందిన విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో 12వ తరగతి మార్కుల ఆధారంగా సీట్లను భర్తీ చేసేందుకు రాష్ట్రాలకు అనుమతి ఇవ్వాలని కేంద్రానికి సీఎం విజయ్ విజ్ఞప్తి చేశారు. నీట్ రద్దు చేయడం ద్వారా రాష్ట్రాలకు స్వేచ్ఛ ఇవ్వాలన్నారు.

# ఫోక్సో కేసును కులానికి ఆపాదించే యత్నం

## ఇది కుల సమస్య కాదని గుర్తించాలన్న గంగుల



**హైదరాబాద్, మే 13 :** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కొడుకు సాయి భగీరథ్ విషయంలో బీఆర్ఎస్ భాధితురాలి పక్షాన ఉందని మాజీ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ నేతల ఒత్తిడితోనే కేంద్ర మంత్రి కొడుకుపై కేసు నమోదు చేశారన్నారు. బండి సంజయ్ కొడుకు పోక్సో కేసును కులానికి ఆపాదించే ప్రయత్నం చేస్తున్నారు. ఇది కుల సమస్య కాదు. లా అండ్ ఆర్డర్ సమస్య. నిన్న కరీంనగర్ లో బెదిరింపు ధోరణిలో మాట్లాడిన బండి సంజయ్ ఎవరి అంతు చూస్తావ్..? బాధితురాలిని అంతం చేస్తావా, లేకపోతే ఎవరు ప్రశ్నిస్తే వాళ్ళను అంతం చేస్తావా..? అని గంగుల ప్రశ్నించారు. చట్టానికి, పోలీసులకు బండి సంజయ్ కుమారుడు సహకరించాలన్నారు. కాగా బండి సాయి భగీరథ్‌పై ఇప్పటికే పోక్సో కేసు నమోదుచేసిన పోలీసులు.. అతడిపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో తాజాగా కొన్ని సెక్షన్లను అదనంగా చేర్చారు. పోక్సో చట్టం సెక్షన్ 5(1) రెడ్ విత్ 6ను జత చేశారని తెలిసిందే. ఇంతకుముందు బాలిక తల్లి ఫిర్యాదు మేరకు పేట్‌బషీరాబాద్ పోలీసులు సెక్షన్ 11 రెడ్ విత్ 12 ఆఫ్ పోక్సో చట్టం, బీఎన్ఎస్ 74, 75 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసు దర్యాప్తును మహిళా ఐపీఎస్ అధికారి రితిరాజ్‌కు అప్పగించిన నేపథ్యంలో వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి.

# లిఫ్ట్‌లో మరో చిన్నారి మృత్యువాత

## గచచిబౌలి హాస్టల్‌లో ఐదేళ్ల చిన్నారి మృతి



**హైదరాబాద్, మే 13 :** గచ్చిబౌలిలో తీరని విషాదం చోటు చేసుకుంది. లిఫ్టులో ఇరుక్కుని మరో చిన్నారి మృత్యువాత పడిం ది. గౌలిదొడ్డిలోని ఒక ఉమెన్స్ పీజీ హాస్టల్‌లో ఓ బాలిక లిఫ్ట్ లో ఇరుక్కుని మృతి చెందింది. వెస్ట్ బెంగాల్‌కు చెందిన ఒక కుటుంబం ఉపాధి కోసం నగరానికి వలస వచ్చి.. గౌలిదొడ్డి లోని మహి ఉమెన్స్ పీజీ హాస్టల్ లో వంట పనులు చేస్తూ జీవనం సాగిస్తోంది. ఆ కుటుంబానికి చెందిన ఐదేళ్ల చిన్నారి బిస్తూ గోష్, స్థానిక పాఠశాలలో రెండో తరగతి చదువుతోంది. బుధవారం ప్రమాదవశాత్తు అపార్ట్‌మెంట్‌లోని లిఫ్ట్ ఆ చిన్నారి గ్రౌండ్ ఫ్లోర్ నుండి ఐదో అంతస్తుకు వెళ్తున్న క్రమంలో.. మూడవ అంతస్తు వద్ద చిన్నారి జుట్టు లిఫ్ట్ డోర్లలో ఇరుక్కుపోయింది. అది గమనించేలోపే లిఫ్ట్ కదలడంతో.. చిన్నారి తల నుజ్జునుజ్జు అయి అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. సమాచారం అందుకున్న స్థానికులు డయల్ 100కు కాల్ చేయగా.. పోలీసులు, హైడ్రా, ఫైర్ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. లిఫ్ట్‌లో ఇరుక్కుపోయిన చిన్నారి మృతదేహాన్ని అత్యంత శ్రమతో బయటకు తీశారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. హాస్టల్ నిర్వాహకుల నిర్లక్ష్యం ఉందా? అనే కోణంలో విచారణ సాగుతోంది. ఐదేళ్ల చిన్నారి కళ్లముందే విగతజీవిగా మారడంతో ఆ తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి.

# అమూల్ పాలధరలు పెంపు

- లీటర్‌కు రెండు రూపాయలు పెంచిన సంస్థ
- నేటి నుంచే పెంచిన ధరలు అమల్లోకి
- అదే బాటలో మదర్ డెయిరీ కూడా పెంపు

**హైదరాబాద్, మే 13 :** అమూల్ బ్రాండ్‌పై పాల ఉత్పత్తులు విక్రయించే గుజరాత్ కోఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ పాల ధరలను పెంచింది. లీటర్‌కు రూ.2 చొప్పున పెంచుతూ నిర్ణయం తీసుకుంది. మే 14 నుంచి పెరిగిన ధరలు అమల్లోకి రానున్నాయి. అమూల్ స్టాండర్డ్ మిల్క్, గేదె పాలు, ఆవు పాలు, గోల్డ్, స్లిమ్ / ట్రిమ్, టీ-స్పెషల్ పాల ధరలు లీటరుకు రూ.2 చొప్పున పెరగనున్నాయి. గతేడాది మే 1న చివరి సారిగా ధరలు సవరించింది. ఉత్పత్తి వ్యయం పెరిగిన నేపథ్యంలో ధరల పెంపు నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని అమూల్ తెలిపింది. పశవుల దాణా, ప్యాకేజింగ్ ఖర్చులు, చమురు ధరలు పెరుగుదల దీనికి కారణమని పేర్కొంది. పాల రకాన్ని బట్టి లీటరుకు 2.5 నుంచి 3.5 శాతం మేర ధరలు పెరుగుతున్నాయని, ఆహార పదార్థాల ద్రవ్యోల్బణంతో పోలిస్తే ఈ పెంపు తక్కువేనని పేర్కొంది. మదర్ డెయిరీ కూడా పాల ధరలను పెంచింది. లీటరుకు రూ.2 చొప్పున పెంచుతున్నట్లు ప్రకటించింది. మే 14 నుంచి పెరిగిన పాల ధరలు అమల్లోకి రానున్నాయని తెలిపింది. పాల ధరలను అమూల్, మదర్ డెయిరీ పెంచిన నేపథ్యంలో ఇతర కంపెనీలూ ఇదే బాటలో పయనించే అవకాశం ఉంది.

# గుర్తు తెలియని వ్యక్తి దారుణ హత్య

**మెదక్, మే 13 :** మెదక్ జిల్లా శివంపేట మండలం శభాష్‌పల్లి గ్రామ శివారులో గుర్తు తెలియని ఓ వ్యక్తిని హత్య చేసి పడేయడంతో స్థానికంగా కలకలం రేగింది. బుధవారం ఉదయం అటుగా వెళ్లిన పలువురు మృతదేహాన్ని చూసి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు తూప్రాన్ సీఐ వెంకటరాజా గౌడ్, స్థానిక ఎస్ఐ మధుకర్ రెడ్డి అక్కడికి చేరుకొని పరిశీలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ ఘట్‌కేసర్ మండలం అంకుశాపూర్ గ్రామానికి చెందిన ఎండీ అన్వర్ (50) ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నట్టు గుర్తించారు. మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు అతడిని హత్య చేసి శభాష్‌పల్లి గ్రామ శివారులో పడేసినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. హత్యకు గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ఎన్‌టిఏ వైఫల్యంతో విద్యార్థులకు శాపం!



**కొందరు మాఫియాతో చేతులు కలపడం వల్లనే పేపర లీకేజీలు జరుగుతున్నాయి. వారిని గుర్తించాలి. కఠినంగా శిక్షించాలి. నీట్ పేపర్ దోషులకు కఠిన శిక్షలు పడితే తప్ప ఇలాంటి తప్పిదాలు పునరావృతం అవుతూనే ఉంటాయి. ఒకప్పుడు టెన్త్ లేదా ఇంటర్ పరీక్ష పేపర్లు లీక్ అయి-ఎతే సంబంధిత మంత్రి రాజీనామా చేసేవారు. అంతగా నైతిక బాధ్యత వహించేవారు. కానీ నీట్ పేపర్ లీక్ కావడం లక్షల మంది విద్యార్థుల భవితవ్యాన్ని ప్రమాదంలో పడేసింది. దేశంలో వైద్య విద్య పట్టణ ప్రాంతాల్లోని ఎగువ మధ్యతరగతి, ఉన్నత వర్గాల వారికే అందుబాటులో ఉంది. సామాన్యులు వైద్య విద్య చదివించడం దాదాపు అసాధ్యమైన పరిస్థితి ఏర్పడింది.**

గతంలో ప్రతి రాష్ట్రం ఎంసెట్ నిర్వహించుకోవడంతో ఇలాంటి బాధలు ఉండేవి కావు. నీట్‌ను తమిళనాడు అస్సలు ఒప్పుకోలేదు. కానీ 2017లో మోడీ ప్రభుత్వం కేంద్రీకరణ విధానాల్లో భాగంగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఎన్‌టిఎను తీసుకొచ్చి, రాష్ట్రాల పరిధిలో ఉన్న వైద్య విద్య ప్రవేశార్హత నీట్ లో భాగం చేశారు. అన్ని పరీక్షలను తన చెప్పు చేతల్లో ఉంచుకోవాలన్న మోడీ ప్రభుత్వ విధానంతో లీక్ లు, అవకతవకలు షరా మామూలుగా మారిపోయాయి. నీట్ విధానం అన్యాయమని, ఈ విధానాన్ని రద్దు చేసి, వికేంద్రీకరించాలని దక్షిణాది రాష్ట్రాలు కేరళ, తమిళనాడు, కర్ణాటక అసెంబ్లీలో తీర్మానాలు చేశాయి. దాదాపు 400 మందితో ఏర్పడిన ఎన్‌టిఎ నీట్ సహా 46 పరీక్షలను సమన్వయం చేయాల్సి ఉండటం, అందులోనూ అనర్హులు, అక్రమార్కులు భాగస్వాములు కావడం వల్ల ఇవాళ నీట్ పరీక్ష రద్దుకు కారణమయ్యింది. గతంలో నాలుగు సార్లు నీట్, ఒకసారి యుజిసి నెట్ లీక్ కావడమే ఇందుకు నిదర్శనం. 2024లో నీట్ యుజి పరీక్ష అవకతవకలపై బీహార్‌లో అరెస్టులు, సకాలంలో పేపర్ ఇవ్వక పోవడం వల్ల గ్రేస్ మార్క్ లు ఇవ్వాల్సి రావడం సహా ఎన్నో అంశాలు కలకలం రేపాయి. చర్చనీయాంశం అయ్యాయి. పూర్తి భద్రతా ప్రోటోకాల్ పాటించామని, జిపిఎస్ ట్రాక్ చేసిన వాహనాలు, ఎ.ఐ నియంత్రిత సిసి టివి, బయోమెట్రిక్, 5 జి జామర్లు వంటి చర్యలు తీసుకున్నామని ఎన్‌టిఎ చెబుతున్నా అక్రమాలు జరుగుతున్నాయంటే పేపర్ లీక్ మాఫియాను అరికట్టడంలో వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. విద్యార్థుల కలలను భగ్నం చేసే పేపర్ లీక్ లను అడ్డుకోకపోగా, కనీసం నోరుమెదపని ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉ ఒడటం సిగ్గుచేటు. పరీక్షా పే చర్చ అంటూ విద్యార్థులతో చర్చించే ప్రధానికి ఏటా జరుగుతున్న పేపర్ లీక్ లపై కనీసంగా మాట్లాడడం లేదు. అవిశ్రాంతంగా శ్రమించి ప్రవేశ పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థులు మరోసారి మానసిక ఒత్తిడి, తల్లిదండ్రులపై ఆర్థిక భారం, అనిశ్చితితో శిక్ష అనుభవిస్తున్నారు.

వ్యవస్థ ఇన్ని లక్షల మంది విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటుంటే మోడీ ఇప్పుడు ఎందుకు మాట్లాడరన్నదే ప్రశ్న. నిజానికి నీట్ పరీక్షను తప్పించి ఆయా రాష్ట్రాలకు మునుపటి మాదిరి ఎంసెట్ నిర్వహించుకునే వెసలుబాటు కల్పించడం మేలు. లేదా నీట్ వైఫల్యాలపై చర్యలు తీసు కోవాలి. సిబిఐ విచారణకు ఆదేశించినా అది ఎలాంటి చర్యలు తీసుకుంటుందన్నది కూడా అనుమానమే. పేపర్ లీక్ పై కేంద్రప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలి. బాధ్యులకు కఠి న శిక్షలు పడేలా చేయాలి. విద్యార్థుల భవిష్యత్ ప్రమాదంలో పడకుండా తక్షణ చర్యలు చేపట్టాలి. ఈ నెల 3వ తేదీన నిర్వహించిన నీట్ (యూజీ)-2026 పరీక్షను ఎన్‌టీఏ ర ద్దు చేసింది. పరీక్షను మళ్లీ నిర్వహించటం అనేక మంది విద్యార్థులకు, వారి కుటుంబాలకు ఇబ్బంది కలిగించే నిర్ణయమేనని చెప్పకతప్పదు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై సీబీఐ దర్యాప్తునకు కేంద్రం ఆదేశించింది. పరీక్ష రద్దు నేపథ్యంలో లక్షలాది మంది విద్యార్థులు మళ్లీ పరీక్ష రాయాల్సిన దుస్థితి నెలకొంది. సాధారణంగా ఈ అక్రమాలు గుట్టుచప్పుడు కాకుండా జరిగిపోతుంటాయి. అయితే, ఈసారి ఏజెంట్లు ఒకర్ని మించి మరొకరు సొమ్ము చేసుకునే ఉద్దేశంతో విచ్చలవిడిగా పేపర్‌ను అమ్మటంతో ఈ వ్యవహారం బయటపడింది. ఇలా లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడడం కేవలం కేంద్ర వైఫల్యం గానే చూడాలి. వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే నేషనల్ ఎలిజబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్) కుంభకోణాలకు ఆలవాలంగా మారడం గర్హనీయం.

ఈ నెల 3న జరిగిన నీట్ యుజి 2026 పరీక్ష ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని తేలడంతో పరీక్షను రద్దు చేసి, సిబిఐ విచారణకు జాతీయ పరీక్షల ఏజెన్సీ (ఎన్‌టిఎ) ఆదేశించింది. పేపర్ లీక్, పరీక్ష రద్దుతో 22 లక్షల మంది విద్యార్థులు అనవసరమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. పరీక్షలకు 42 గంటల ముందే రాజస్థాన్‌లోని సీకర్‌లో వాట్సాప్ లో అందుబాటు లోకి వచ్చిన 'అంచనా పేపర్' లో కెమిస్ట్రీ, బయాలజీ విభాగాల్లో 120 నుంచి 140 ప్రశ్నలు నీట్ పరీక్షలో వచ్చాయంటే పరీక్ష నిర్వహణలో డొల్లతనం వెల్లడవుతుంది. ఈ పేపర్‌లోని ప్రశ్నలు ప్రిపేరైన విద్యార్థులు 720 మార్కుల్లో 600 వరకు స్కోర్ చేసి ఉండవచ్చన్నది నిపుణుల మాట. ఈ నెల 1 నుండి అంచనా పేపర్ అభ్యర్థులకు చేరిందని, రూ.20 వేల నుంచి రూ.2 లక్షల వరకూ విక్రయించారని అధికారులు గుర్తించి, పలువురు నిందితులను అరెస్టు చేశారు. ఏదేమైనా ఇలాంటి విషయాల్లో కేంద్రం కఠినంగా వ్యవహరించాల్సి ఉంది.

# చమురు సంక్షోభంతో పొదుపు మంత్రం

- కాన్వాయ్‌లో కార్ల సంఖ్యను తగ్గించిన ప్రధాని
- అదేబాటలో హోంమంత్రి అమిత్ షా
- పలు రాష్ట్రాల సిఎంలు కూడా పొదుపుబాట




**న్యూఢిల్లీ, మే 13 :** పశ్చిమాసియా ఉద్రిక్తతల ఫలితంగా గత కొంతకాలంగా ముడి చమురు ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. చమురు దిగుమతులపై ఆధారపడ్డ అనేక దేశాల్లో సంక్షోభ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో భారతీయులు కూడా వృథా ఖర్చులు తగ్గించుకుని పొదుపు చర్యలను చేపట్టాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా ప్రధాని పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇంధన వినియోగాన్ని తగ్గించేందుకు ప్రధాని తన కాన్వాయ్‌లో కార్ల సంఖ్యను సగానికి తగ్గించాలని ఆదేశించినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. అంతేకాకుండా, విద్యుత్ కార్ల వినియోగాన్ని పెంచాలని కూడా ప్రధాని సూచించినట్టు తెలుస్తోంది. మీడియా కథనాల ప్రకారం, కాన్వాయ్‌లోని కార్ల సంఖ్యను 50 శాతం మేర తగ్గించాలని ప్రధాని భద్రత దళం స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్‌కు (ఎస్‌పీజీ) ఆదేశాలు అందాయి. భద్రతా ప్రోటోకాల్ పాటిస్తూనే పొదుపు చర్యలు చేపట్టాలని ఎస్‌పీజీకి సూచనలు వెళ్లినట్టు సమాచారం. ఈ దిశగా ఎస్‌పీజీ కార్యాచరణ మొదలెట్టినట్టు కూడా తెలుస్తోంది. తన కాన్వాయ్‌లో విద్యుత్ కార్ల సంఖ్యను పెంచేందుకు కూడా చర్యలు తీసుకోవాలని ప్రధాని మోదీ సూచించినట్టు తెలుస్తోంది. ఇందుకోసం ప్రస్తుతం అందుబాటులో ఉన్న కార్లనే వినియోగించాలని, కొత్తవి కొనవద్దని కూడా ప్రధాని స్పష్టం చేసినట్టు సమాచారం. ఇకపోతే హోంమంత్రి అమిత్ షా కూడా తన కాన్వాయ్‌లో వాహనాలను తగ్గించుకున్నట్లు వెల్లడించారు. ఇప్పుడున్న కాన్వాయ్‌లో దాదాపు సగం వరకు తగ్గించారని సమాచారం. ఇతర ప్రభుత్వ శాఖలు కూడా ఈ తరహా పొదుపు చర్యలకు సమాయత్తం అవుతున్నట్టు తెలుస్తోంది. ఇంధన పొదుపు కోసం ఏయే చర్యలు తీసుకోవాలనే దానిపై పలు శాఖలు సమీక్షలు జరుపుతున్నాయి. ఇక మధ్యప్రదేశ్, రాజస్థాన్ సీఎంల కాన్వాయ్ కుదింపునకు కూడా సన్నాహాలు జరుగుతున్నట్టు సమాచారం.

## పొదుపు సూత్రాలు తెలంగాణకు

# నిధులు మాత్రం ఆంధ్రాకా..?

- ప్రధాని తీరుపై మండిపడ్డ కవిత
- భగీరథ్ పారిపోకుండా లుకౌట్ నోటీసులు ఇవ్వాలని డిమాండ్



**హైదరాబాద్, మే 13 :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలంగాణకు వచ్చి పొదుపు సూత్రాలు చెప్పారని.. డబ్బులు మాత్రం ఏపీకి ఇచ్చారని తెలంగాణ రక్షణ సేన(టీఆర్ఎస్) అధ్యక్షురాలు కవిత వ్యాఖ్యానించారు. బుధవారం మీడియాతో కవిత మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుటుంబ సభ్యులు ఆరోపణలు ఎదుర్కొంటున్నారని.. ప్రధాని సభా వేదికను బండి సంజయ్ పంచుకోకుంటే బాగుండేదని అన్నారు. ప్రధాని పర్యటనలో కేంద్ర మంత్రి పాల్గొనడం వల్ల ప్రజల్లోకి తప్పుడు సంకేతం వెళ్లిందన్నారు. బండి సంజయ్ కుమారుడు దేశం దాటి పోకుండా తెలంగాణ పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేయాలని కవిత అన్నారు. బండి సంజయ్ కుమారుడు తప్పు చేసినట్లు రుజువు అయితే కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆడపిల్ల జీవితం నాశనం అయ్యే విధంగా సోషల్ మీడియాలో వీడియోలు పోస్ట్ చేసిన వారిని అరెస్ట్ చేయాలని.. సోషల్ మీడియా అకౌంట్స్ బ్లాక్ చేయాలన్నారు. బాధితురాలి వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేయాల్సిన అత్యుత్సాహం బీఆర్ఎస్ పార్టీకి ఎందుకని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లపై ప్రధాని మోదీ మాట్లాడలేదని టీఆర్ఎస్ అధ్యక్షురాలు అన్నారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదా ఇవ్వాలన్నారు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా కోసం కేంద్ర ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి లేఖ రాయాలన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు పోలవరం పూర్తి చేయాలని కేంద్ర మంత్రిని కలిశారని.. పోలవరం ప్రాజెక్ట్‌ను 5 సార్లు సందర్శించారని తెలిపారు. కానీ తెలంగాణ సీఎం రేవంత్ ఇప్పటి వరకు ఒక్కసారి కూడా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు వెళ్లలేదని విమర్శించారు. ఏపీ నీటి వనరులను సద్వినియోగం చేసుకుంటోందన్నారు. తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వస్తే వాటర్ కమిషన్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. చెక్ డ్యామ్‌లు కట్టి నీటి వనరులను సద్వినియోగం చేస్తామని తెలిపారు. ప్రధాని పర్యటనపై బీఆర్ఎస్ ఒక్క మాట మాట్లాడలేదని విమర్శించారు. ÷ఎలగణనలో ఓబీసీ కాలమ్ పెట్టాలని కవిత డిమాండ్ చేశారు. బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు సాధించడానికి దేశం మొత్తం తిరుగుతామని చెప్పారు. పోలవరం, బనకచర్లపై రిట్ పిటిషన్ వేయనున్నట్లు కవిత తెలిపారు. దీనిపై కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌ను కలిసి వినతి పత్రం ఇస్తామన్నారు. నీట్ లాంటి జాతీయ పరీక్ష పేపర్ల లీక్ ఘటన అంశాన్ని కేంద్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలన్నారు. విద్యార్థుల జీవితాలతో ఆటలు ఆడుకోవద్దని హెచ్చరించారు. టీఆర్ఎస్ జెండా పండుగలో తాను పాల్గొంటానని తెలిపారు. తెలంగాణ రాజకీయ శూన్యతను భర్తీ చేయడానికి తెలంగాణ రక్షణ సేన పుట్టిందని కవిత పేర్కొన్నారు.



## క్రైమ్‌లో తెలంగాణ రైజింగ్

**వెల్‌డన్ రాహుల్ గాంధీ అంటూ కేటీఆర్ ట్వీట్**

**హైదరాబాద్, మే 13 :** తెలంగాణలో ఆడబిడ్డలపై నేరాలు పెరగడం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. అత్యధిక కేసులు కలిగిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం.. మహిళలపై నేరాల్లో దేశంలోనే అగ్రస్థానానికి చేరిందని ఆరోపించారు. తెలంగాణ మహిళలపై నేరాల రేటులో దేశంలోనే మొట్టమొదటి స్థానంలో నిలిచిందని, సైబర్ నేరాలు కూడా భారీగానే పెరిగాయని విమర్శించారు. ఈ మేరకు ట్విట్టర్ ద్వారా కేటీఆర్ మండిపడ్డారు. దేశంలోని ముఖ్యమంత్రుల్లో అత్యధిక క్రిమినల్ కేసులు ఉన్న సీఎం రేవంత్ రెడ్డి అని అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ ఇచ్చిన నివేదికను ఈ సందర్భంగా కేటీఆర్ ప్రస్తావించారు. 'దేశంలోనే ఏ ముఖ్యమంత్రికి లేనంతగా సీఎం/హోంమంత్రి రేవంత్ రెడ్డిపై అత్యధిక క్రిమినల్ కేసులు ఉన్నాయి. ఆయన నాయకత్వంలో ఇప్పుడు తెలంగాణ మహిళలపై నేరాల్లో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. సైబర్ నేరాల్లో కూడా టాప్‌లో ఉంది.' అని ట్విట్టర్ (ఎక్స్)లో కేటీఆర్ పేర్కొన్నారు. వెల్‌డన్ రాహుల్ గాంధీ.. నిజంగానే తెలంగాణ రైజింగ్ అంటూ కాంగ్రెస్ నాయకత్వాన్ని వ్యంగ్యంగా అభినందించారు.

## కళ్లాల సౌకర్యం లేక

# రైతులకు నష్టం

- అకాల వర్షంతో తడిసి ముద్దవుతున్న ధాన్యం
- తక్కువ ధరలకు దళారులకు అమ్ముకునే దుస్థితి

**కాకినాడ, మే 13 :** ధాన్యాన్ని ఆరబోసుకునేందుకు కళ్లాల సౌకర్యం లేకపోవడంతో రైతులు నానా అవస్థలు పడుతున్నారు. ప్రధాన రహదారుల వెంబడి కొంతమంది రైతులు ధాన్యాన్ని ఆరబోస్తున్నారు. 17 శాతం తేమ ఉండాలనే రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. సుమారు నాలుగు రోజుల పాటు ఎండలో ధాన్యాన్ని ఆరబోయాల్సి వస్తోంది. ఇటీవల రెండుసార్లు కురిసిన వర్షాలకు ధాన్యం తడిసిపోయింది. దీంతో, పచ్చి ధాన్యాన్ని దళారులకే తక్కువ ధరకు అమ్ముకుంటున్నారు. 75 కిలోల సాధారణ రకానికి రూ.1,725, 'ఎ' గ్రేడ్ రకానికి రూ.1,740 మద్దతు ధర ఇవ్వాలి. దళారులు కొన్ని ప్రాంతాల్లో 1250 నుంచి రూ.1300, మరికొన్ని ప్రాంతాల్లో రూ.1,400 మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. దీంతో, బస్తాపై రైతులు రూ.300 నుంచి రూ.400 వరకూ నష్టపోయారు. దళారికి 75 కిలోల బస్తా రూ.1,400కు అమ్ముకోవాల్సి వచ్చిందని వాపోయారు. 70 శాతం మంది ఈ విధంగానే ధాన్యాన్ని అమ్ముకున్నారని తెలిపారు. ప్రభుత్వం సకాలంలో కొనుగోలు ప్రక్రియ ప్రారంభించలేదు. తేమ శాతం నిబంధన వంటి కారణాల వల్ల వ్యాపారులకు అమ్ముకుంటున్నారు. 75 కిలోల బస్తాను రూ.1,400 కే ఇచ్చేయాల్సి వచ్చిందని వాపోయారు. ధాన్యం కొనుగోళ్లలో దళారుల ఇష్టారాజ్యం కొనసాగుతోంది. దీంతో, మద్దతు ధర లభించక అన్నదాతలు నష్టపోతున్నారు. కాకినాడ జిల్లాలో ఇప్పటికే 90 శాతం వరి కోతలు పూర్తయ్యాయి. ఆరు లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి వచ్చింది. ఇందులో ప్రభుత్వం కొన్నది 1.30 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే. ఈ ఏడాది రబీలో ఎకరాకు సుమారు 45 బస్తాల దిగుబడి వచ్చింది. కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్తున్న ధాన్యాన్ని నిబంధనల పేరుతో తిరస్కరిస్తుండడం, మేఘాలు, వర్షాలు భయపెడుతుండడంతో రైతులు గత్యంతరంలేని పరిస్థితుల్లో దళారులను తెగనమ్ముకోవాల్సి వస్తోంది. ఈ ఏడాది రబీ సీజన్లో కాకినాడ జిల్లాలో 1.87 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. 6.76 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. ఇప్పటి వరకూ 1.65 లక్షల ఎకరాల్లో కోతలు పూర్తయ్యాయి. సుమారు ఆరు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అయ్యింది. ఇందులో 1.30 లక్షల మెట్రిక్ టన్నుల (21.67 శాతం) ధాన్యాన్ని మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేసింది. 3.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని దళారులు కొనుగోలు చేశారు. మిగిలిన ధాన్యం కళ్లాల్లోనే ఉంది. వాతావరణ పరిస్థితులు భయపెడుతున్న నేపథ్యంలో వరి కోత, నూర్పిడి పనులను 95 శాతం మేర యంత్రాల ద్వారానే పూర్తి చేస్తున్నారు.

## బండి భగీరథ్ అప్‌స్కాండింగ్

**నగరంలో పలుచోట్ల పోస్టర్ల కలకలం**

**హైదరాబాద్, మే 13 :** కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు అవడం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. నగరంలోని పలు ప్రాంతాల్లో బండి భగీరథ్ అబ్‌స్కాండింగ్ అంటూ పోస్టర్లు వెలిశాయి. ఈ పోస్టర్లలో 'బండి భగీరథ్ పరారీలో ఉన్నాడు. ఆచూకీ తెలిస్తే సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో తెలియజేయండి' అని రాసి ఉంది. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఈ పోస్టర్లు దర్శనమిస్తున్నాయి. గత కొన్ని రోజులుగా బండి భగీరథ్ మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉందని.. అతడు పరారీలో ఉన్నట్టు పోలీసులు చెబుతున్నారు. భగీరథ్ కోసం పోలీసులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. తనపై లైంగిక దాడి చేశాడంటూ భగీరథ్‌పై బాలిక ఫిర్యాదు చేసింది. ఈ కేసుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీరియస్‌గా స్పందిస్తూ.. తక్షణమే చర్యలు తీసుకోవాలని డీజీపీ సీవీ ఆనంద్‌ను ఆదేశించారు. దీంతో ఈ కేసుపై ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) ఏర్పాటు చేస్తూ డీజీపీ ఆదేశాలు జారీ చేశారు. కేసును దర్యాప్తు చేస్తున్న సిట్.. భగీరథ్‌కు నోటీసులు జారీ చేసింది. ఈరోజు(బుధవారం) మధ్యాహ్నం 2 గంటలకు విచారణకు రావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొంది. మరోవైపు తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ భగీరథ్.. తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

## బైకును ఢీకొన్న కారు..

**ఇద్దరు మృతి**


**హైదరాబాద్, మే13 :** హైదరాబాద్ నాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. బుధవారం మల్లాపూర్ స్వాగత్ కన్వెన్షన్ వద్ద ద్విచక్ర వాహనాన్ని ఓ కారు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై వెళ్తున్న ఇద్దరు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతిచెందారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. మృతులు మౌలాలికి చెందిన గణేశ్, గంగాధర్‌గా పోలీసులు గుర్తించారు. వీరిద్దరూ ప్రతిరోజు కూలీ పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. ఇద్దరి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదానికి అతివేగమే కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే కారులోని వ్యక్తులు అక్కడి నుంచి పరారయ్యారు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. నాచారం పోలీస్ స్టేషన్ వద్ద మృతుల బంధువులు ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## రాధన్ పండిట్ వెట్రివేల్ విషయంలో యూటర్న్

**విమర్శలు రావడంతో నియామకాన్ని రద్దు చేస్తే ఉత్తర్వులు**

**చెన్నై, మే 13 :** జ్యోతిష్యుడు రాధన్ పండిట్ వెట్రివేల్ విషయంలో తమిళనాడు సీఎం విజయ్ వెనక్కు తగ్గారు. ఆయనను తన ఓఎస్‌డీగా నియమిస్తూ ఇటీవల జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేశారు. ఒక జ్యోతిష్యుడిని ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీగా నియమించడం ఏమిటని ప్రతిపక్షాలు, మిత్రపక్షాల నుంచి విమర్శలు వచ్చిన నేపథ్యంలో సీఎం విజయ్ వెనక్కు తగ్గారు. వెట్రివేల్‌కు గతంలో ఇచ్చిన నియామక ఉత్తర్వులను రద్దు చేసినట్టు ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశాలు జారీ చేశారు. తాజాగా అసెంబ్లీలో జరిగిన బలపరీక్షలో సీఎం విజయ్ నెగ్గిన విషయం తెలిసిందే. అయితే, విశ్వాస పరీక్షకు ముందు వీసీకే ఎమ్మెల్యే వాణి అర్సు ఓఎస్‌డీ అంశాన్ని లేవనెత్తారు. శాస్త్రీయత, తార్కిక ఆలోచనా ధోరణితో ముందుకు సాగాలని అన్నారు. మూఢనమ్మకాలను పక్కనపెట్టాలని చెప్పారు. 'మన ప్రభుత్వం జ్యోతిష్యానికి కాక శాస్త్రీయ దృక్పథానికి ప్రాధాన్యం ఇవ్వాలి' అని అసెంబ్లీ వేదికగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో రాధన్ నియామక ఉత్తర్వులను ఉపసంహరించుకున్నామని ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. రిక్కి రాధన్ పండిట్ వెట్రివేల్ దగ్గర విజయ్ జ్యోతిష సలహాలు తీసుకుంటుంటారు. ఎన్నికలకు ముందే ఆయన టీవీకే విజయాన్ని ఊహించారు. జయలలిత సహా పలువురు ప్రముఖ రాజకీయ నాయకులకు కూడా ఆయన సలహాలు ఇచ్చేవారు. మంగళవారం ముఖ్యమంత్రికి ప్రత్యేక విధుల అధికారి గా వెట్రివేల్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. అయితే దీనిపై అన్ని పార్టీల నుంచి వ్యతిరేకత వ్యక్తమైంది. ఆ విమర్శలపై విజయ్ స్పందిస్తూ.. ఆ నియామకాన్ని పునఃసమీక్షిస్తామని తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఓఎస్డీ బాధ్యతల నుంచి వెట్రివేల్‌ను తప్పిస్తూ విజయ్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. బలపరీక్ష అనంతరం ఈ ఉత్తర్వులు వెలువడ్డాయి.

# యాపిల్‌కు పోటీగా గూగుల్‌బుక్



టెక్ దిగ్గజం గూగుల్ 'గూగుల్ బుక్'ను ఆవిష్కరించింది. జెమినై ఏఐ ఆధారంగా రూపొందించిన సరికొత్త ఏఐ కేటగిరీ ల్యాప్‌టాప్‌ను తీసుకువచ్చింది. ఆండ్రాయిడ్ క్రోమ్‌ఓఎస్ ఆధారంగా ఇది పనిచేయనుంది. తాజాగా ఆండ్రాయిడ్ షోలో గూగుల్ దీనిని పరిచయం చేసింది. గూగుల్‌బుక్ యూజర్లకు ఆటోమేటిక్‌గా ఆండ్రాయిడ్ యాప్స్ అందుబాటులో ఉంటాయి. వాటితోపాటు జెమినై ఏఐ ఫీచర్లను పొందొచ్చు. వీటికి క్రోమ్ ఓఎస్ ఎక్స్‌పీరియన్స్ అదనం. వాస్తవంగా ఏ ఆపరేటింగ్ సిస్టమ్‌ను వాడారో గూగుల్ (+శీశీస్త్రశ్రీవ) అధికారికంగా వెల్లడించలేదు. అయితే ఏఐ ఇంటెలిజెన్స్ కోసం అధునాతన ఓఎస్‌ను రూపొందించినట్లు సంస్థ తెలిపింది. ఇది యాపిల్ మ్యాక్‌బుక్ నియోకు పోటీ ఇవ్వనుందని తెలుస్తోంది. 2011 మే 11న గూగుల్ తొలిసారి క్రోమ్‌బుక్స్‌ను ఆవిష్కరించింది. సరిగ్గా 15 ఏళ్ల తర్వాత ఈ గూగుల్‌బుక్‌ను తీసుకువచ్చింది. ఈ గూగుల్‌బుక్‌లో మ్యాజిక్ పాయింటర్, క్రియేట్ యువర్ విడ్జెట్ వంటి ఫీచర్లు ఉన్నాయి. మ్యాజిక్ పాయింటర్ ఏఐ ఆధారిత కర్సర్. దానిని గూగుల్ డీప్‌మైండ్ అభివృద్ధి చేసింది. వినియోగదారులు స్క్రీన్‌పై తమ కర్సర్‌ను ఎక్కడుంచారో దానినిబట్టి వెంటనే తగిన సూచనలు పొందే వీలుంది. ఇక, చిన్న ప్రాంప్ట్ ఇవ్వడం ద్వారా సొంతంగా విడ్జెట్‌ను రూపొందించుకోవచ్చు. గూగుల్ బుక్‌మార్ఫ్ ఫైల్ బ్రౌజర్ ద్వారా ఫోన్‌లోని ఫైళ్లను యాక్సెస్ చేసుకోవచ్చు. ల్యాప్‌టాప్స్, ఫోన్ల మధ్య కనెక్టివిటీని గూగుల్‌బుక్స్ మరింత పెంచనున్నాయి.




# పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యం

- పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల అనివార్యం
- ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, మే 13:** పశ్చిమాసియా ఉద్రిక్తతల ఫలితంగా చమురు ధరలు పెంచ క తప్పదని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సంజయ్ మల్హోత్రా కీలక వ్యాఖ్యలు చేశారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఇలానే కొనసాగితే భారత్‌లో పెట్రోల్, డీజిల్ ధరల పెంపు తప్పకపోవచ్చన్నారు. స్విట్జర్లాండ్‌లో స్విస్ నేష నల్ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఎఓఈ) నిర్వహించిన కాన్ఫ రెన్స్‌లో ఈ మేరకు ఆయన మాట్లాడారు. ఇరాన్ యుద్ధం కారణంగా ముడి చమురు సరఫరాకు ఆటంకం కలిగితే, ప్రభుత్వం ఆ భారాన్ని వినియోగదా రుల పైకి బదిలీ చేసే అవకాశం ఉందని గవర్నర్ అన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాలను తగ్గించిందని, చమురు కంపెనీలు నష్టాలను భరిస్తూ ధరలను నియంత్రిస్తున్నాయని గవర్నర్ తెలిపారు. అయితే ఇది ఎంతకాలం సాధ్యమవుతుందనేది ప్రశ్నార్థకంగా మారిందని పేర్కొన్నారు. చమురు ధరలు పెరిగితే అది దేశ ఆర్థిక వ్యవస్థపై, ముఖ్యంగా వస్తువుల రవాణా ఖర్చులపై ప్రభావం చూపి ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది. పెట్రోల్, డీజిల్ వాడకాన్ని తగ్గించాలని, వీలైనంత వరకు ప్రజా రవాణాను ఉపయోగించాలని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దేశ ప్రజలను కోరారు. బంగారం కొనుగోళ్లను ఏడాది పాటు వాయిదా వేసుకోవాలని పిలుపునిచ్చా రు. ఈ క్రమంలోనే బంగారంపై కస్టమ్స్ సుంకాన్ని 6 నుంచి 15 శాతానికి కేంద్రం పెంచింది. దీంతో బంగారం ధరలకు రెక్కలొచ్చాయి. గత కొంత కాలంగా చమురు ధరలూ పెంచుతారన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో గవర్నర్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.



# పంజాబ్ కింగ్స్‌పై రూమర్లు..

## ప్రీతి జింటా వార్నింగ్

ఈ ఐపీఎల్ సీజన్‌లో తొలుత అదిరే ఆటతో వరుస విజయాలతో దూసుకెళ్లిన పంజాబ్ కింగ్స్.. సెకండాఫ్‌లో చతికిలపడింది. వరుసగా నాలుగో ఓటమితో ప్లేఆఫ్ ఆశలను సంక్లిష్టం చేసుకుంది. ఈ నేపథ్యంలో గత కొన్ని రోజులుగా పంజాబ్ జట్టుపై నెట్టింట విమర్శలు వ్యక్తమవుతున్నాయి. జట్టు ఆటగాళ్లలో క్రమశిక్షణ, సమన్వయం లోపించాయని, దీనివల్లే వరుస ఓటములు చవిచూడాల్సి వస్తోందని ప్రచారం జరుగుతోంది. దీంతో ఈ వార్తలపై పంజాబ్ కింగ్స్ సహ యజమాని ప్రీతి జింటా ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇలాంటి అసత్య ప్రచారం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. "విమర్శలు, అసత్య ప్రచారం మధ్య చాలా తేడా ఉంటుంది. గేమ్ గురించి ఆరోగ్యకరమైన చర్చను మేం స్వాగతిస్తాం. కానీ, ఉద్దేశపూర్వకంగా అసత్య కథనాలను వ్యాప్తి చేస్తూ.. మా ఆటగాళ్లు, జట్టు పరువుకు భంగం కలిగిస్తే మాత్రం సహించేది లేదు. నిరాధార సమాచారం విషయంలో మీడియా అప్రమత్తంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరుతున్నా" అని ప్రీతి జింటా తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. అటు పంజాబ్ కింగ్స్ జట్టు కూడా దీనిపై సోషల్ మీడియాలో స్పందించింది. "క్రీడల్లో విమర్శలు, సరదా సంభాషణలు, అభిప్రాయాలు సాధారణమే. కానీ, చౌకబారు ఆదరణ కోసం అసత్య కథనాలను సృష్టించడం ఆటలో భాగం కాదు. పాపులారిటీ కోసం తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసే ముందు వాస్తవాలను నిర్ధరించుకోవాలని కోరుతున్నాం" అని ఫ్రాంఛైజీ రాసుకొచ్చింది. ఇటీవల పంజాబ్ ఆటగాడు చాహల్ విమానంలో ఈ-సిగరెట్ పీల్చినట్లుగా ఉన్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే దిల్లీతో జరిగిన మ్యాచ్‌లో చాహల్‌కు బౌలింగ్ ఇవ్వకపోవడంతో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌పై విమర్శలు వ్యక్తమయ్యాయి. మరోవైపు ఈ జట్టు ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్ ఫిట్‌నెస్ కోల్పోవడమూ చర్చకు దారితీసింది.



# కోహ్లి మెరుపు శతకం

## అగ్రస్థానానికి ఆర్సీబీ.. కోల్‌కతా పరాజయం



రాయ్‌పుర్ : రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు సత్తా చాటింది. ఏకపక్షంగా సాగిన మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో కోల్‌కతాపై ఘనవిజయం సాధించింది. రఘువంశీ (71; 46 బంతుల్లో 7x4, 3x6), రింకు సింగ్ (49 నాటౌట్; 29 బంతుల్లో 3x4, 2x6) రాణించడంతో మొదట కోల్‌కతా 4 వికెట్ల నష్టానికి 192 పరుగులు చేసింది. అనంతరం బంతితో కేకేఆర్ తేలిపోయింది. విరాట్ కోహ్లి (105 నాటౌట్; 60 బంతుల్లో 11x4, 3x6) సూపర్ సెంచరీ సాధించడంతో లక్ష్యాన్ని బెంగళూరు 19.1 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. దేవ్‌దత్ పడిక్కల్ (39; 27 బంతుల్లో 7x4) కూడా రాణించాడు. ఛేదనలో ఓపెనర్ బెతెల్ (15) త్వరగానే ఔటైనప్పటికీ విరాట్ కోహ్లి జోరుతో బెంగళూరు అలవోకగా విజయాన్నందుకుంది. గత రెండు మ్యాచ్‌ల్లో డకౌటైన కోహ్లి ఈసారి అదరగొట్టాడు. వీలైనప్పుడల్లా బంతిని బౌండరీ దాటిస్తూ జట్టును లక్ష్యం దిశగా నడిపించాడు. వైభవ్ అరోరా ఓవర్లో నాలుగు ఫోర్లు కొట్టిన అతడు.. కార్తీక్ త్యాగి బౌలింగ్‌లో ఓ బంతిని సిక్స్‌గా మలిచాడు. పడిక్కల్ కూడా బ్యాట్ ఝుళిపించాడు. త్యాగి, నరైన్ ఓవర్లలో రెండేసి ఫోర్లు దంచేశాడు. పదో ఓవర్లో ఆర్సీబీ స్కోరు 100 దాటింది. కోహ్లి 32 బంతుల్లోనే అర్ధశతకం సాధించాడు. పది ఓవర్ల తర్వాత కూడా కోహ్లి ఎలాంటి శ్రమ లేకుండా పరుగులు రాబట్టాడు. అయితే పడిక్కల్‌ను త్యాగి ఔట్ చేయడంతో 92 పరుగుల రెండో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. అతడి స్థానంలో వచ్చిన పాటీదార్ (11) సాధికారికంగా ఆడలేకపోయినా, కోహ్లి బౌండరీల వేట కొనసాగించడంతో ఆర్సీబీ లక్ష్యం దిశగా సాగింది. పాటీదార్‌ను నరైన్ ఎక్కువ సేపు నిలవనివ్వలేదు. ఆఖరి నాలుగు ఓవర్లలో బెంగళూరుకు 36 పరుగులు అవసరమయ్యాయి. జోరుమీదున్న కోహ్లి ప్రత్యర్థికి తమపై ఒత్తిడి తెచ్చే అవకాశమివ్వలేదు. ధనాధన్ బ్యాటింగ్‌ను కొనసాగించిన అతడు.. అనుకుల్ రాయ్ ఓవర్లో ఫోర్, సిక్స్‌తో సమీకరణాన్ని తేలికగా మార్చేశాడు. డేవిడ్ (2) కూడా ఔటైనా.. ఎలాంటి నాటకీయతకు అవకాశమివ్వకుండా జితేశ్ (8 నాటౌట్)తో కలిసి కోహ్లి పని పూర్తి చేశాడు. ఈ క్రమంలో అతను 58 బంతుల్లో ఐపీఎల్‌లో 9వ శతకాన్ని పూర్తి చేసుకున్నాడు.



# స్వల్ప లాభాల్లో సూచీలు..

## రూపాయి మరింత పతనం

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు స్వల్ప లాభాల్లో ముగిశాయి. రోజంతా తీవ్ర ఒడుదొడుకులు ఎదుర్కొన్న సూచీలు.. ఆరంభ నష్టాల నుంచి గట్టెక్కాయి. మెటల్, ఆయిల్, గ్యాస్ స్టాక్స్ దన్నుగా నిలిచాయి. నిఫ్టీ 23,400 ఎగువన ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ మరింత క్షీణించింది. ఓ దశలో రూ.95.80 వద్ద ఆల్‌టైమ్ కనిష్ఠాన్ని తాకింది. సెన్సెక్స్ ఉదయం 74,439.34 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 74,559.24) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా ఒడుదొడుకులు ఎదుర్కొంది. ఇంట్రాడేలో 74,134.48- 75,191.57 మధ్య దాదాపు వెయ్యి పాయింట్ల మేర కదలాడిన సూచీ.. చివరకు 49.74 పాయింట్ల లాభంతో 74,608.98 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 33.05 పాయింట్ల లాభంతో 23,412.60 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 95.71గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఏషియన్ పెయింట్స్, టాటా స్టీల్, అదానీ పోర్ట్స్, బీఈఎల్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు లాభపడ్డాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, ఇన్ఫోసిస్, టీసీఎస్, సన్‌ఫార్మా, టెక్‌మహీంద్రా షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 107 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు ధర 4701 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# సన్‌రైజర్స్ కంగారొద్దు : కైఫ్



ఐపీఎల్ 2026 సీజన్ ప్లేఆఫ్స్ రేసు రసవత్తరంగా మారింది. తాజాగా సన్‌రైజర్స్‌ను చిత్తు చేసిన గుజరాత్ అనూహ్యంగా పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. ఆ జట్టు వరుసగా ఐదు మ్యాచుల్లో గెలవడం గమనార్హం. ఇక ఆర్సీబీ, సన్‌రైజర్స్, హైదరాబాద్, పంజాబ్ కింగ్స్ తర్వాత స్థానాల్లో నిలిచాయి. సీఎస్‌కే, రాజస్థాన్ కూడా తమ అవకాశాలు కోసం పోటీ పడుతున్నాయి. టాప్-4లో నిలవాలనుకొనే జట్లను మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్ హెచ్చరించాడు. అలాగే తొలిసారి అహ్మదాబాద్‌లో ఆడి ఘోర ఓటమిని చవిచూసిన సన్‌రైజర్స్ ఎలాంటి కంగారు పడక్కర్లేదని వ్యాఖ్యానించాడు. "సీఎస్‌కేతో చెపాక్ వేదికగా సన్‌రైజర్స్ తలపడనుంది. సొంత మైదానం కావడంతో చెన్నై సూపర్ కింగ్స్‌కు అడ్వాంటేజ్ ఉంటుంది. తప్పకుండా ఎస్ఆర్‌హెచ్‌కు కఠిన సవాల్ ఎదురవుతుంది. అయితే, పరిస్థితులను త్వరగా అలవర్చుకుని ఆడితే పెద్ద కష్టమేం కాదు. గుజరాత్‌తో మ్యాచ్‌లో అదే పొరపాటును సన్‌రైజర్స్ చేసింది. తప్పకుండా దీనిపై వారి డ్రెస్సింగ్ రూమ్‌లో చర్చించుకోవాలి. అలాగని ఈ ఓటమితో కంగారు పడాల్సిన అవసరం లేదు. ఇక చివరి మ్యాచ్ రాయల్ ఛాలెంజర్స్‌తో హైదరాబాద్‌లో తలపడనుంది. ఈ రెండు మ్యాచులు సన్‌రైజర్స్‌కు అత్యంత క్లిష్టమైనవే. అయితే, టాప్-4 కోసం పోటీపడుతున్న జట్లేవీ సురక్షితంగా ఉన్నాయని అనుకోవద్దు" అని కైఫ్ వెల్లడించాడు.

## ట్రాఫిక్‌లో 100కి.మీ వేగంతో వెళ్లినట్టు: అశ్విన్

అహ్మదాబాద్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్‌పై గుజరాత్ టైటాన్స్ భారీ విజయం సాధించింది. 169 పరుగుల లక్ష్య ఛేదనలో 86 రన్స్‌కే కుప్పకూలింది. ఈ క్రమంలో అశ్విన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. "హైవేపైనా.. ట్రాఫిక్‌లోనూ ఒకే స్పీడ్‌తో వెళ్లగలమా? కానీ, అభిషేక్ శర్మ ఆ తప్పే చేశాడు. హైవేలపైనా 100 కి.మీ కంటే ఎక్కువ స్పీడ్‌తో వెళ్లే అవకాశం ఉంటుంది. కానీ, ట్రాఫిక్‌లోనూ వెళ్తే ఎవరో ఒకరు గాయపడతారు. క్రికెట్ కూడా అంతే. పరిస్థితికి తగ్గట్టుగా స్పందించాలి. అభిషేక్ ఔటైన బంతికి సింగిల్ తీసి.. నాన్‌స్ట్రైకింగ్‌కు వెళ్లుంటే బాగుండేది. మంచి భాగస్వామ్యాన్ని నిర్మిస్తే సన్‌రైజర్స్ విజయం సాధించే అవకాశాలు ఎక్కువ. విరాట్, రోహిత్ శర్మ ఎందుకు లెజెండ్స్ అయ్యారో కుర్రాళ్లు తెలుసుకోవాలి. వారు పరిస్థితులను అర్థం చేసుకుని ఆడతారు. ఏ రోడ్డుపైన అయినా ఒకే వేగంతో వెళ్లు. సన్‌రైజర్స్‌లో టాప్ -3 బ్యాటర్లలో ఒక్కరు కూడా బాధ్యత తీసుకోలేదు" అని అశ్విన్ విశ్లేషించాడు.



# బంగారం, వెండిలపై కస్టమ్స్ డ్యూటీ 15 శాతానికి పెంచిన కేంద్రం

**న్యూఢిల్లీ, మే 13:** బంగారం, వెండి దిగుమతులపై కస్టమ్స్ డ్యూటీని కేంద్రం తాజాగా పెంచింది. బేసిక్ కస్టమ్స్ డ్యూటీని 10 శాతానికి, అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్‌మెంట్ సెస్‌ను 5 శాతానికి పెంచింది. దీంతో, మొత్తం దిగుమతుల సుంకం 15 శాతానికి చేరింది. గతంలో ఇది 6 శాతంగా ఉండేది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ రికార్డు స్థాయిలో 95.75కి పతనమైన నేపథ్యంలో అప్రమత్తమైన ప్రభుత్వం కస్టమ్స్ డ్యూటీని పెంచింది. బంగారం వినియోగంలో భారత్ ప్రపంచంలో రెండో స్థానంలో ఉన్న విషయం తెలిసిందే. వెండి వినియోగంలో ప్రథమ స్థానంలో ఉంది. దేశీయ అవసరాల కోసం భారత్ ఎక్కువగా దిగుమతులపైనే ఆధారపడుతోంది. ఇక ఈక్విటీ మార్కెట్‌లో రాబడులు మందగించిన నేపథ్యంలో గతేడాది భారత్‌లో బంగారానికి డిమాండ్ పెరిగింది. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ నివేదిక ప్రకారం, ఈ మార్చితో ముగిసిన త్రైమాసికంలో గోల్డ్ ఆధారిత ఎక్స్‌చేంజ్ ట్రేడెడ్ ఫండ్స్‌లో పెట్టుబడులు గతేడాది ఇదే కాలంతో పోలిస్తే 186 శాతం మేర పెరిగాయి. కస్టమ్స్ డ్యూటీ పెంపుతో బంగారం, వెండికి డిమాండ్ తగ్గే అవకాశం ఉంది. ఇప్పటికే ధరలు అధికంగా ఉన్నందున కస్టమ్స్ డ్యూటీ పెంపుతో బంగారం, వెండికి డిమాండ్ తగ్గవచ్చని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. బంగారం, వెండి దిగుమతుల కట్టడి కోసం ఇటీవల ప్రభుత్వం 3 శాతం ఐజీఎస్‌టీ విధించింది. దీంతో, బ్యాంకులు దిగుమతులకు దాదాపు నెల రోజుల పాటు బ్రేక్ చెప్పాయి. ఫలితంగా ఏప్రిల్‌లో దిగుమతులు 30 ఏళ్ల నాటి కనిష్ఠాన్ని తాకాయి. పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో ఆర్థిక ఇబ్బందులను తట్టుకునేందుకు దేశ ప్రజలు పొదుపు చర్యలు పాటించాలని ప్రధాని మోదీ ఆదివారం పిలుపునిచ్చిన విషయం తెలిసిందే.

## విడాకులకపై నటి మౌనీ రాయ్ చిరాకు

### అవాస్తవ ప్రచారాలు ఆపాలని పోస్ట్



తన భర్త సూరజ్ నంబియార్‌తో విడిపోతున్నట్టుగా వచ్చిన రూమర్లపై నటి మౌనీరాయ్ స్పందించారు. అవాస్తవాలను ప్రచారం చేయడం మాను కోవాలని సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. తమ వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించొద్దని విజ్ఞప్తి చేశారు. మౌనీరాయ్, సూరజ్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒకరినొకరు అన్‌ఫాలో కావడంతో విడిపోతున్నారన్న ప్రచారం జరగ్గా నటి రియాక్ట్ అయ్యారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే మౌనీరాయ్ కొన్ని రోజులుగా భర్తతో ఉన్న ఫొటోలు పోస్ట్ చేయలేదు. మరోవైపు, సూరజ్ నంబియార్ ఇన్‌స్టాలో పెళ్లి ఫొటోలు కూడా కనిపించడం లేదు. ప్రస్తుతం ఆయన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా అందుబాటులో లేకపోవడం గమనార్హం. అకౌంట్‌ను డిలీట్ చేసినట్టు సమాచారం. 2022 జనవరిలో సూరజ్ నంబియార్-మౌనీరాయ్ వివాహం జరిగింది. 'నాగిని' సీరియల్‌తో ఆకట్టుకున్న మౌనీరాయ్.. 'గోల్డ్', 'బ్రహ్మాస్త్ర' తదితర సినిమాల్లో నటించారు. 'కేజీయఫ్ చాప్టర్ 1' (కన్నడ), 'వేదా' (హిందీ) తదితర చిత్రాల్లో స్పెషల్ సాంగ్స్‌తో అలరించారు.

## కన్నడసీమలో తీవ్ర విషాదం


### గుండెపోటుతో నటుడు, నిర్మాత దిలీప్ రాజ్ మృతి

కన్నడ చిత్రపరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. ప్రముఖ నటుడు, నిర్మాత దిలీప్ రాజ్ (47) బుధవారం తెల్లవారుజామున గుండెపోటుతో కన్నుమూశారు. బెంగళూరులోని తన నివాసంలో ఉన్న సమయంలో ఆయనకు ఒక్కసారిగా గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే ఆయన మ-రణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. దిలీప్ రాజ్ మృతితో శాండల్‌వుడ్ దిగ్భ్రాంతికి గురైంది. ఈ వార్త తెలుసుకున్న 'కాంతార' నటుడు రిషబ్ శెట్టి సోషల్ మీడియా వేదికగా దిలీప్ రాజ్‌కు నివాళులు అర్పించారు. 'ఒక మంచి నటుడు, దర్శకుడు, నిర్మాత.. అన్నింటికీ మించి ఒక అద్భుతమైన మనిషి. మనం కలిసిన సందర్భాలు తక్కువైనా, మీ వ్యక్తిత్వం నా గుండెల్లో ఎప్పటికీ చెరగని ముద్ర వేసింది. మీ ఆత్మకు శాంతి చేకూరాలి' అంటూ రిషబ్ శెట్టి ఎమోషనల్ పోస్ట్ చేశారు. దిలీప్ రాజ్ కేవలం నటుడిగానే కాకుండా నిర్మాతగా, డబ్బింగ్ ఆర్టిస్ట్‌గా కూడా కన్నడ ఇండస్ట్రీలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. పునీత్ రాజ్‌కుమార్ నటించిన 'మిలనా' చిత్రంలో ఆయన పోషించిన ప్రతినాయకుడి పాత్ర ఆయన కెరీర్‌లోనే మైలురాయిగా నిలిచింది. 'యు-టర్న్', 'బాయ్‌ఫ్రెండ్' వంటి పలు విజయవంతమైన సినిమాలతో పాటు 'హిట్లర్ కళ్యాణ' వంటి పాపులర్ సీరియల్స్‌లోనూ ఆయన నటించారు. ఆయన మృతి పట్ల కన్నడ సినీ ప్రముఖులు మరియు అభిమానులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.



## రెజ్లింగ్ నేపథ్యంలో పెద్ది మూవీ

# దంగల్‌తో పోల్చకుండా జాగ్రత్తలు



ప్రస్తుతం రామ్ చరణ్ అభిమానులు ఎదురుచూస్తోన్న చిత్రం 'పెద్ది'. బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానుండడంతో టీమ్ ప్రచారం జోరు పెంచింది. ఈ నేపథ్యంలో తాజాగా 'పెద్ది' ఆర్ట్ డైరెక్టర్ అవినాశ్ కొల్లా ఓ ఇంటర్వ్యూలో మేకింగ్ విశేషాలు పంచుకున్నారు. ఈ సినిమా కూడా కుస్తీ (రెజ్లింగ్) నేపథ్యంలో సాగుతుంది. దీంతో ఇది బాలీవుడ్ బ్లాక్ బస్టర్ 'దంగల్'ను గుర్తుచేయకుండా ఉండటమే తమ ముందున్న ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ సినిమా చూస్తున్నప్పుడు ప్రేక్షకులకు 'దంగల్' సినిమా అస్సలు గుర్తుకు రాకూడదనేది మా టీం ముందున్న అతిపెద్ద సవాలు. అందుకే సెట్ వర్క్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకున్నాం. ఎక్కడా దంగల్‌ను పోలిన సెట్‌లు వేయలేదు. అలా ఉండకూడదనేదే ప్రధాన ఉద్దేశంగా పని చేశాం. ప్రేక్షకులు ఇదివరకే ఇలాంటి సెట్స్ చూశామనే భావన కలగకుండా ఉండటానికి మేము ఎన్నో ప్రయోగాలు చేశాం. 'పెద్ది'లో కొన్ని కొత్త ఆలోచనలు కూడా చేశాం' అని అవినాశ్ కొల్లా చెప్పారు. తన కెరీర్‌లోనే ఇది అత్యుత్తమ స్క్రిప్ట్ అని, ఇలాంటి గొప్ప చిత్రానికి పనిచేసే అవకాశం రావడం తన అదృష్టమని తెలిపారు. కథలోని ఎమోషన్‌ను ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యేలా చేయడంలో తన వంతు కృషి చేస్తున్నట్లు చెప్పారు. రామ్ చరణ్‌కు జోడీగా జాన్వీకపూర్ నటించిన ఈ సినిమాను రూ.300 కోట్ల భారీ బడ్జెట్‌తో రూపొందిస్తున్నారు. మే 18న దీని ట్రైలర్ విడుదల కానుంది. కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్, దివ్యేందు, జగపతిబాబు, బొమన్ ఇరానీ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. శ్రుతిహాసన్ స్పెషల్ సాంగ్‌లో మెరవ-నున్నట్లు సమాచారం.

## శ్రీను వైట్లతో

# శర్వానంద్ మూవీ





టాలీవుడ్ హీరో శర్వానంద్ ప్రస్తుతం వరుస విజయాలతో మంచి జోష్‌లో ఉన్నారు. ఈ ఏడాది సంక్రాంతి కానుకగా విడుదలైన 'నారీ నారీ నడుమ మురారి' కుటుంబ ప్రేక్షకులను అలరించి బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకుంది. అలాగే ఇటీవల విడుదలైన మోటోక్రాస్ రేసింగ్ నేపథ్యంలో తెరకెక్కిన 'బైకర్' కూడా ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ పొందింది. ఈ విజయాల ఊపుతో శర్వానంద్ ఇప్పుడు వరుసగా విభిన్న కథలను ఎంపిక చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ప్రస్తుతం దర్శకుడు సంపత్ నంది తెరకెక్కిస్తున్న 'భోగి' చిత్రంలో శర్వానంద్ నటిస్తున్నారు. 1960ల నాటి నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయతి కథానాయికలుగా కనిపించనున్నారు. ఈ సినిమా చిత్రీకరణ వేగంగా కొనసాగుతోంది. ఇదిలా ఉండగా, ఇప్పుడు శర్వానంద్ తన తదుపరి చిత్రాన్ని హాస్య కథా చిత్రాల దర్శకుడు శ్రీను వైట్లతో చేయడానికి సిద్ధమైనట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ సినిమాలో శ్రీను వైట్ల మార్క్ కామెడీకి తోడు 'కాలయానం' అనే వైవిధ్యమైన అంశాన్ని జోడిస్తున్నట్లు సమాచారం. హాస్యంతో పాటు సైన్స్ ఫిక్షన్ అంశాలు కలిస్తే ప్రేక్షకులకు కొత్త తరహా అనుభూతి కలుగుతుందని చిత్రబృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది. మొదట ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించాల్సి ఉండగా, కొన్ని కారణాల వల్ల వారు ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నారని సమాచారం. ఇప్పుడు ఈ చిత్రాన్ని నిర అనిల్ సుంకర తన నిర్మాణ సంస్థ ద్వారా నిర్మించబోతున్నట్లు తెలుస్తోంది. 'నారీ నారీ నడుమ మురారి' తర్వాత శర్వానంద్-అనిల్ సుంకర కాంబినేష వస్తున్న రెండో సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై మం అంచనాలు నెలకొన్నాయి.జులై 2026 నుంచి ఈ సిని రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుందని, వచ్చే సంక్రాంతికి చిత్రాన్ని విడుదల చేయాలనే ఆలోచనలో మేకర్స్ ఉన్నట్లు సమాచారం. ఇక హీరోయిన్ ఎంపిక విషయంలో కూడా ఆసక్తికర చర్చ సాగుతోంది. తొలు పూజా హెగ్డే, మమితా బైజు పేర్లు వినిపించినా, తాజా సమాచారం ప్రకారం మిస్ ఇండియా రన్నరప్ మానస వారణాసిని హీరోయిన్‌గా ఎంపిక చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల 'కపుల్ ఫ్రెండ్లీ చిత్రంతో గుర్తింపు తెచ్చుకున్న ఈ తెలుగమ్మాయి, శర్వానంద్ సరసన నటించేందుకు అంగీకరించినట్లు సి వర్గాల్లో టాక్ వినిపిస్తోంది.ఒకవేళ ఇదే నిజమైతే శర్వానంద్-మానస జోడీ వెండితెరపై కొత్త ఫీల్‌ను తీసుకురావడం ఖాయమనే అభిప్రాయం వ్యక్తమవుతోం ప్రస్తుతం కథా పనులు తుది దశకు చేరుకున్నాయని, త్వరలోనే చిత్రబృందంపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని సమాచారం.



## బన్నీతో మరోమారు జతకట్టనున్న పూజా

బుట్టబొమ్మ పూజా హెగ్డే కు అదృష్టం పట్టిందని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. పూజా వరుసగా అరడజను సినిమాలు డిజాస్టర్ అందుకున్నాయి. ఈ లెక్కన పూజా హెగ్డే పేరు కూడా ఎక్కడా వినిపించ కూడదు. కానీ, అదేంటో ఈ చిన్నది వరుస ఫ్లాపులను అందుకున్నా అవకాశాలు మాత్రం కుప్పలు తెప్పలుగా వచ్చి పడుతున్నాయి. ప్రస్తుతం పూజా చేతిలో మూడు సినిమాలు ఉన్నాయి. ఇప్పటికే ఆమె నటించిన జననాయగన్ రిలీజ్ కి సిద్ధమవుతోంది. ఇది కాకుండా హిందీలో వరుణ్ ధావన్ సరసన తేరా హో జాన్ సినిమాలో పూజా నటిస్తోంది. ఇందులో అమ్మడి అందాల ఆరబోత చూసి ఫ్యాన్స్ షాక్ అవుతున్నారు. ఇక ఇప్పుడు పూజా మరో లక్కీ ఛాన్స్ ని పట్టేసిందని సమాచారం. అల్లు అర్జున్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్న విషయం తెల్సిందే. కోలీవుడ్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో బన్నీ నటిస్తోన్న రాకా శరవేగంగా షూటింగ్ జరుపుకొంటుంది. దీని తరువాత బన్నీ, మరో కోలీవుడ్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ డైరెక్షన్ లో ఒక సినిమా చేయనున్న విషయం తెల్సిందే. ఈ చిత్రంలో బన్నీకి జోడిగా పూజా హెగ్డే పేరును అనుకుంటున్నారట. ఇప్పటికే బన్నీతో దువ్వాడ జగన్నాథం, అల వైకుంఠపురంలో లాంటి సినిమాల్లో నటించింది. ఇక ఇప్పుడు ముచ్చటగా మూడోసారి ఈ జంట రొమాన్స్ చేయనున్నారు. త్వరలోనే లోకేష్.. పూజాను అధికారికంగా సినిమాలోకి ఆహ్వానించనున్నాడట. అయితే పూజా అదృష్టం బానే ఉన్నా.. మార్కెట్ పరంగా బన్నీకి రిస్క్ అని కొందరు చెప్పుకొస్తున్నారు.

# జులై నుంచి సెట్ పైకి..

## అనిల్ రావిపూడి మల్టీస్టారర్ చిత్రం షూటింగ్ అప్డేట్

వరుస బ్లాక్ బస్టర్ హిట్స్‌తో ఇండస్ట్రీలో సక్సెస్‌ఫుల్ డైరెక్టర్‌గా దూసుకుపోతున్నాడు అనిల్ రావిపూడి. దీంతో ఆయన నుంచి వచ్చే సినిమాల కోసం సినీ లవర్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ ఇయర్ మెగాస్టార్ చిరంజీవి మన శంకర వర ప్రసాద్ గారు చిత్రంతో ప్రేక్షకులను పలకరించిన ఈయన ఇప్పుడు.. మల్టీస్టారర్ చిత్రాన్ని అనౌన్స్‌చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు విక్టరీ వెంకటేష్, కళ్యాణ్ రామ్ హీరోలుగా ఒక క్లీన్, టిపికల్ అనిల్ ఎంటర్‌టైన్మెంట్‌ను సిద్ధం చేస్తున్నాడు. ఇప్పటికే దీనిపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రాగా.. కీర్తీ సురేష్, కృతి శెట్టి హీరోయిన్లుగా నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ అప్డేట్ వచ్చింది. వచ్చే ఏడాది సంక్రాంతి టార్గెట్‌గా తెరకెక్కబోతున్న ఈ సినిమా షూటింగ్ జులై నుంచి మొదలు కానుంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగుతుంది. ఇక ఈ సినిమా మ్యూజిక్ డైరెక్టర్ విషయంలో కూడా వార్తలు రాగా.. జీవీ ప్రకాష్ కుమార్ ఫైనల్ అయ్యారు. నవంబర్, లేదా డిసెంబర్ కల్లా టోటల్ షూట్ కంప్లీట్ చేసి 2027 సంక్రాంతికి విడుదల చేయనున్నారు' అని ఓ పోస్ట్ వైరల్‌గా మారింది.



Uttejitha:-Printed,editor,Pablished And owned By M.chandrasek her.46-801u2.Budhawerpeta.kurnool.andrapradesh.pin 518002.printed At Uttejitha -Printers.Kurnool.Ap.cell 9440140418. RNI ApTEEL2008/24570.